**విలేఖరులు కావలెను**

ప్రత్రికా రంగం లో సరికొత్త సంచలనం.. మా జన సముద్రం.. ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం.. అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 186 | గురువారం, ఫిబ్రవరి 6, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




## రైతుభరోసాపై చేసింది గోరంత.. చెప్పుకునేది కొండంత

::: మాజీ మంత్రి హరీశ్‌రావు

## తెలంగాణలోనూ చికిత్సకు అనుమతి



ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకంపై చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయం

తెలంగాణలో డీఎంఈ గుర్తించిన ఆసుపత్రుల్లో చికిత్సకు అనుమతి

ఆసుపత్రులను గుర్తించాలని ఎన్టీఆర్ వైద్య సేవ సీఈవోకు ఆదేశాలు

చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయం

# పల్లెపోరుకు కసరత్తు



ఉదయం 11గంటలకు సిఎల్‌పి సమావేశం

పాల్గొననున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

కులగణన, వర్గీకరణ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై దిశానిర్దేశం స్థానిక ఎన్నికల వ్యూహాలపై చర్చ అనంతరం ఢిల్లీకి సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి సారథి మహేశ్‌కుమార్

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గేతో భేటీ

కులగణన, వర్గీకరణపై నివేదిక

హైదరాబాద్: నగరంలోని ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డి లో గురువారం ఉదయం 11 గంటలకు సీఎల్పీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలకు పలు అంశాలపై దిశానిర్దేశం చేయనున్నారు. బిసి కులగణన, ఎస్‌సి వర్గీకరణ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై కూడా చర్చ జరుగుతుందని పార్టీ వర్గాల సమాచారం. దీంతో పాటు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేస్తారు. సిఎల్‌పి సమావేశం అనంతరం గురువారం సాయంత్రం సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్‌లు ఢిల్లీ వెళ్లనున్నారు. కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గెని కలిసి బిసి కులగణన, ఎస్‌సి వర్గీకరణపై వివరించనున్నారు.

## కేంద్రమంత్రి కుమారస్వామికి మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు

కేంద్రమంత్రి కుమారస్వామిని కలిసిన మంత్రి లోకేశ్

మాజీ ప్రధాని దేవగౌడ ఆశీస్సులు తీసుకున్న లోకేశ్

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సుమారు రూ.12వేల కోట్ల నిధులు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి



కేంద్ర భారీపరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అక్కడే ఉన్న ఆయన తండ్రి, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడను కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవనానికి సుమారు రూ. 12వేల కోట్ల నిధులు

(మిగతా 2వ పేజీలో)

## తుదిదశకు స్వర్ణ తాపడం పనులు

ఈ నెల 20 లోపు పనులు పూర్తి .. 23న కుంభాభిషేకానికి ఏర్పాట్లు

భక్తుల వసతులకు తలపెట్టిన పనులు మాత్రం అసంపూర్తిగానే

నిధుల రాక నిలిచిన పనులు... కొత్త ప్రతిపాదనలు సీఎం పేషీలో పెండింగ్






## ఆ రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు: తుమ్మల

ఎకరం వరకు సాగు చేస్తున్న వారికి నిధులు జమ చేస్తామన్న మంత్రి

మొత్తం 17.03 లక్షల రైతుల అకౌంట్లలోకి నిధులు జమ

ముఖ్యమంత్రి ఆదేశాలతో ఈ నిధులు పంపిణీ చేస్తున్నామన్న మంత్రి

## ప్రయాగ్‌రాజ్: మహా కుంభమేళాలో మోదీ పుణ్య స్నానం



ఢిల్లీ: మహా కుంభమేళా సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచరించారు. అనంతరం ఆయన గంగాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఆ సమయంలో ప్రధాని వెంట ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఉన్నారు. జనవరి 13న మొదలైన మహాకుంభ మేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో.. ఇవాళ మహా కుంభమేళాలో పవిత్ర స్నానం ఆచరించేందుకు ప్రధాని మోదీ ప్రయాగ్‌రాజ్ వచ్చారు. హెలికాప్టర్‌లో అరైల్ ఘాట్ వద్దకు.. అక్కడి నుంచి బోట్‌లో సంగమం వద్దకు చేరుకున్నారు.ప్రధాని రాక నేపథ్యంలో అరైల్ ఘాట్ నుంచి సంగమం వరకు భారీ భద్రతా మోహరించారు.

# రాప్తాడు మండలంలో గడ్డివాము దగ్ధం

# ఆర్థికసహాయం అందించిన భూమిరెడ్డి మహనందిరెడ్డి






అనంతపురం జిల్లా, రాప్తాడు మండలం ఫిబ్రవరి 05: రాప్తాడు నియోజకవర్గం,రాప్తాడు మండల కేంద్రానికి చెందిన రైతు దండు శివయ్యకి చెందిన గడ్డివాము పూర్తిగా కాలి పోయిన విషయం తెలుసుకొన్న భూమిరెడ్డి మహనంది రెడ్డి రూ 10,000 -/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో యర్రగుంట సుదర్శన్ రెడ్డి, తాటిచెర్ల సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి,ప్రసన్నాయపల్లి సర్పంచ్ శశికళ భాస్కర్,ఉపసర్పంచ్ నాగార్జున,విద్యకమిటీ చేర్మెన్ విరంజినేయులు,దండు శంకర్, దండు రామాంజినేయులు, వెన్నపూస శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎకరంలోపు రైతులకు 'తొలి' భరోసా

## 17.03 లక్షల రైతుల ఖాతాల్లో

## రూ.533 కోట్లకు పైగా జమ చేసిన ప్రభుత్వం



హైదరాబాద్: రైతు భరోసా పథకం అమల్లో భాగంగా తొలుత ఎకరం విస్తీర్ణం వరకున్న సాగు భూములకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం విడుదల చేసింది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా 17.03 లక్షల రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.533 కోట్లకు పైగా నిధులు జమ చేసింది. గత నెల 26న రైతు భరోసా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని 27వ తేదీన 4,41,911 మంది రైతుల ఖాతాల్లో రూ.593 కోట్లు జమ చేశారు. దీంతో ఇప్పటివరకు దాదాపుగా 21.45 లక్షల మంది రైతులకు రూ.1,126.54 కోట్ల మొత్తాన్ని రైతుభరోసా కింద అందజేసినట్లయింది.

**72 లక్షల మందికి పైగా రైతులకు...**

రాష్ట్రంలో తాజాగా నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వే ప్రకారం కోటిన్నర ఎకరాలకు పైగా వ్యవసాయ యోగ్యమైన భూమిని రైతు భరోసాకు అర్హత గలదిగా తేల్చారు. 72 లక్షల మందికి పైగా రైతుల వద్ద ఉన్న ఈ భూములన్నింటికీ ఖజానాలో నిధుల లభ్యతను బట్టి రైతుభరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఖజానాలో ఉన్న నిధులను బట్టి విడతల వారీగా రెండు, మూడు ఎకరాల ప్రాతిపదికన రైతులకు పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బుధవారం ఎకరం వరకు ఉన్న భూమికి రైతు భరోసా నిధులివ్వగా, ఎకరం పైబడి రెండు ఎకరాల వరకు గల రైతులకు త్వరలోనే ఈ పథకం కింద నిధులను జమ చేయనున్నారు. అయితే సరిగ్గా ఎప్పుడు మలివిడత నిధులు విడుదల చేస్తారనే అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు.

**వ్యవసాయ యోగ్యం కాని భూములు 2.50 లక్షల ఎకరాలు!**

రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యం కాని భూములు అటు ఇటుగా రెండున్నర లక్షల ఎకరాలని అధికారులు లెక్క తేల్చినట్లు తెలిసింది. గత నెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ ఎక్స్‌టెన్షన్ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా జరిపిన సర్వేలో 2.10 లక్షల ఎకరాలు సాగు యోగ్యం కానివిగా గుర్తించగా, 21 నుంచి 24వ తేదీ వరకు సాగిన గ్రామ సభల్లో వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదుల అనంతరం వాటి విస్తీర్ణం 2.50 లక్షల ఎకరాలకు పెరిగినట్లు తెలిసింది.

హైదరాబాద్ సమీపంలోని రంగారెడ్డి, యాదాద్రి%-%భువనగిరి, మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లాల్లో రియల్ వెంచర్లుగా, ఇతర అవసరాలకు వినియోగిస్తున్న భూములపై ఫిర్యాదులు వచ్చిన సంగతి తెలిసిందే. కాగా పలు జిల్లాల్లోని కొన్ని గ్రామాల్లో తొలుత వ్యవసాయ యోగ్యం కాని భూములుగా గుర్తించిన వాటిని తర్వాత సాగుకు పనికొచ్చేవిగా మార్చారు. ఈ కసరత్తు కోసం ప్రభుత్వం దాదాపు వారం రోజుల సమయం తీసుకుంది. కూడికలు, తీసివేతల తరువాత సాగు యోగ్యం కాని భూముల విస్తీర్ణం 2.50 లక్షల ఎకరాలుగా నిర్ధారించినట్లు తెలిసింది.

**రైతులకిచ్చిన మాట నిలబెట్టుకుంటాం**

రైతులకిచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రైతు భరోసా నిధులను నిర్ణీత కాల వ్యవధిలో చెల్లిస్తుంది. ఈ పథకం కింద ఇప్పటివరకు రూ.1,126.54 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. ఇప్పటికే రైతుబంధు (కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో) కింద రూ.7,625 కోట్లు, రుణమాఫీకి రూ.20,616.89 కోట్లు, రైతు భీమాకు రూ.3000 కోట్లు చెల్లించాం. పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

# లెక్క తప్పలేదు

## అన్ని వర్గాల లెక్కలు తేలాయి.. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసమే ఒక్క రోజులో బీఆర్ఎస్ సర్వే

## నరేంద్ర నుంచి రాజేందర్ వరకు బీసీలను వెళ్లగొట్టారు.. మంత్రితో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి సీతక్క

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన ప్రక్రియ ఎక్కడా లెక్క తప్పలేదని, అన్ని సామాజిక వర్గాల లెక్కలు పక్కాగా తేలాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ప్రస్తుత కులగణనలో లభించిన సమాచారం ఆధారంగానే సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చెప్పారు. మంత్రితో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజల నుంచి సమస్యలపై వినతిపత్రాలు తీసుకున్నారు. ప్రజల విజ్ఞప్తులను అక్కడికక్కడే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడిన సీతక్క కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడారు. మేక వన్నె పులిలా బీసీ, ఎస్సీల హక్కులను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో ఒక్క రోజులోనే సర్వే పూర్తి చేశారని, అదంతా కేవలం లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కోసమేనని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌కు కులగణన గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.

ఆలె నరేంద్ర, ఈటల రాజేందర్ లాంటి బలమైన బీసీ నేతలను పార్టీ నుంచి వెళ్లగొట్టారన్నారు. తమ సర్వేను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అప్పుడు జరిగిన కులగణన ఎందుకు బయటపెట్టలేదో కేసీఆర్‌ను ప్రశ్నించలేదని అన్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం, ఇన్‌చార్జ్ భేటీకి ప్రత్యేకత ఏమీ లేదని, ప్రతి మూడు నెలలకోసారి ఎమ్మెల్యేలతో సమావేశం ఉంటుందని సీతక్క చెప్పారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని, ఆయన సంగతి పార్టీ చూసుకుంటుందని చెప్పారు.

**అధికారులను వెళ్లి కలవండి**

మంత్రితో ముఖాముఖిలో భాగంగా తమకు వచ్చిన వినతులను సంబంధిత అధికారులకు చేరవేస్తామని, వాటి పరిష్కారానికి ప్రజలు స్థానిక అధికారులను సంప్రదించాలని సీతక్క చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. గ్రామాల రోడ్లు,



హోంగార్డు ఉద్యోగాలు, పంట రుణాల మాఫీ, కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ షాపుల ఏర్పాటు, వడ్డీ వ్యాపారుల ఆగడాలు, ధరణి తదితర అంశాలపై ప్రజలు మంత్రి సీతక్కకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఎంఏ.ఫహీం, మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, టీపీసీసీ నేత అల్లం భాస్కర్ పాల్గొన్నారు.

## రైతుభరోసాపై చేసింది గోరంత.. చెప్పుకునేది కొండంత ::: మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్: రైతుభరోసా విషయంలో చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత.. అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఈ ప్రభుత్వం రైతులందరికీ ఎకరాకు రూ.7,500 చొప్పున రైతుభరోసా ఇస్తామని ప్రకటించి దానిని రూ.6 వేలకు కుదించిందని బుధవారం ఆయన ఒక ప్రకటనలో మండిపడ్డారు. 'ఎకరంలోపు భూమి ఉన్న రైతులకు మాత్రమే రైతు భరోసా విదిల్చి, ఇచ్చిన మాట మీద నిలబడ్డట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. రాష్ట్రంలో 68 లక్షల మంది రైతులుండగా ఇందులో 21,45,330 మందికి రైతు భరోసా ఇచ్చినట్లు చెప్తోంది. మరి మిగతా రైతుల పరిస్థితి ఏమిటి. 2023 వానాకాలానికి సంబంధించి, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరం లోపు భూమి ఉన్న రైతుల సంఖ్య 22,55,181గా గుర్తించి రైతుబంధును ఇచ్చి%శీ%ది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వీరి సంఖ్యను 21,45,330 మందిగా గుర్తించింది. అంటే ఎకరాలోపు భూమి ఉన్న 1,09,851 మంది రైతులకు కోత విధించింది'అని హరీశ్‌రావు అన్నారు.

## తెలంగాణలోనూ చికిత్సకు అనుమతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య బీమా పథకం అమలుపై కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ డీఎంఈ గుర్తించిన ఆసుపత్రులలో చికిత్స పొందేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రిఫరల్ ఆసుపత్రులను గుర్తించాలని ఎన్టీఆర్ వైద్య సేవ సీఈవోకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో వైద్యం చేయించుకున్న పలువురు ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులు, పెన్షనర్లు తమ తమ బిల్లులు రీయింబర్స్ కాక నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర విభజన అనంతరం చాలామంది ఏపీ ఉద్యోగులు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్ సంస్థల ఉద్యోగులు కూడా హైదరాబాద్‌లోనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇక నుండి తెలంగాణ డీఎంఈ గుర్తించిన ఆసుపత్రుల్లో ఏపీ ఉద్యోగులు చికిత్స చేయించుకునేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

## కేంద్రమంత్రి కుమారస్వామికి మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు

విడుదల చేసినందుకు కుమారస్వామికి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ ప్రజల సెంటిమెంట్ తో పాటు వేలాదిమంది కార్మికుల ఆందోళన, మనోభావాలను అర్థం చేసుకుని పెద్దమనసుతో సహకారం అందించారని కొనియాడారు. స్టీల్ ప్లాంట్ ను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేయడం, ఉత్పాదకత పెంపుదలకు చర్యలు చేపట్టడం, కార్మికుల సమస్యలను నేరుగా తెలుసుకోవడంలో మీ చొరవ శ్లాఘనీయమని అన్నారు. అనకాపల్లి వద్ద ప్రైవేటురంగంలో ఏర్పాటుకానున్న ఆర్సెలర్స్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ ఉక్కు పరిశ్రమ వల్ల ఏపీ యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు కేంద్రం తరపున అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు.



## తుదిదశకు స్వర్ణ తాపడం పనులు

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ విమానగోపురానికి చేపట్టిన స్వర్ణతాపడం పనులు పూర్తికావొచ్చాయి. ఈ నెల 23న కుంభాభిషేకం కార్యక్రమానికి దేవాదాయశాఖ ఏర్పాట్లు చేస్తోంది. దాతలు ఇచ్చిన సొమ్ముతోపాటు దేవస్థానం నిధులు రూ.21 కోట్లతో సుమారు 60 కిలోలకు పైగా బంగారంతో స్వర్ణతాపడం పనులు చేపట్టారు. సీసీ కెమెరాల నిఘాలో పనులు రాత్రింబవళ్లు జరుగుతున్నాయి. అయితే, భక్తుల మనోభావాలకు అనుగుణంగా క్షేత్ర ప్రాశస్త్యం పెంచే చర్యలు తీసుకోవడంతోపాటు భక్తులకు మరిన్ని వసతులు కల్పించాల్సిన అవసరముంది. ఆలయ ఉద్ఘాటన జరిగిన రెండు సంవత్సరాలు కావొస్తున్నా నిధుల లేమితో వసతుల పనులు ఇంకా పూర్తికాలేదు. మార్చిలో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల నాటికి పెండింగ్ పనులు పూర్తయ్యే పరిస్థితి లేదు.

## ఆ రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు: తుమ్మల

### ఎకరం వరకు సాగు చేస్తున్న వారికి నిధులు జమ చేస్తామన్న మంత్రి

### మొత్తం 17.03 లక్షల రైతుల అకౌంట్లలోకి నిధులు జమ

### ముఖ్యమంత్రి ఆదేశాలతో ఈ నిధులు పంపిణీ చేస్తున్నామన్న మంత్రి



రైతు భరోసా నిధులు ఈ రోజు నుండి అర్హులైన రైతుల ఖాతాల్లో జమ కానున్నాయని తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మొదటి విడతగా ఎకరం వరకు సాగు భూమి ఉన్న దాదాపు 17.03 లక్షల రైతుల ఖాతాల్లో బుధవారం నిధులు జమ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిధుల పంపిణీ జరుగుతున్నదని ఆయన తెలిపారు. ప్రభుత్వం నాలుగు పథకాల అమలులో భాగంగా గణతంత్ర దినోత్సవం నాడు రైతు భరోసా నిధులను విడుదల చేసింది. ఆ రోజు సెలవు దినం కావడంతో, మరుసటి రోజు ఒక్కో మండలానికి ఒక గ్రామంలో రైతు భరోసా నిధులను చెల్లించారు. 32 జిల్లాల్లోని 563 గ్రామాల్లో రూ. 4,41,911 మంది రైతులకు ఒక్కో ఎకరానికి మొదటి విడతగా రూ.6 వేల పెట్టుబడి సాయం అందించింది.

## టీటీడీ సంచలన నిర్ణయం..!! అన్యమత ఉద్యోగులపై బదిలీ వేటు.

## టీటీడీలో 18 మంది అన్యమత ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు.


### టిటిడి బోర్డు ఉత్తర్వులు జారీ.



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 5 జనసముద్రం న్యూస్

ఆంధ్రప్రదేశ్ తిరుమల తిరుపతి దేవస్థానం సంచలన నిర్ణయం తీసుకుంది. తిరుమలలో అన్యమత ప్రచారం చేస్తూ తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తున్న 18 మంది ఉద్యోగులను బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది.టీటీడీ లో మరో 300 మంది అన్యమతస్తులు వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్నట్లు ప్రాథమికంగా గుర్తించింది. బదిలీ అయిన వారిలో టీటీడీ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, ఎస్వీయు అయుర్వేద కాలేజీ ప్రిన్సిపాల్,లెక్చరర్లు, తదితరులు ఉన్నారు... టీటీడీ ఉద్యోగులుగా ఉంటూ హిందూ మతేతర సంప్రదాయాలను అనుసరిస్తున్న 18 మంది ఉద్యోగులను గుర్తించిన అధికారులు.నవంబర్ 18, 2024 టీటీడీ బోర్డు తీర్మానం, ఎండోమెంట్ యాక్ట్ 1060, 1989 ప్రకారం హిందూమత సంప్రదాయాన్ని అనుసరిస్తామని ప్రమాణం చేసి టీటీడీలో ఉద్యోగం పొంది నేడు అన్యమతాన్ని అభ్యసిస్తూ... భక్తుల మనోభావాలను, టీటీడీ పవిత్రతను దెబ్బతీస్తున్న కొందరు ఉద్యోగులు.18 మంది అన్యమత ఉద్యోగుల్లో ఎవరైనా తిరుమల, టీటీడీ అనుబంధ ఆలయాల్లో, ఆలయ అనుబంధ విభాగాల్లో పనిచేస్తున్నట్లయితే వెంటనే బదిలి చేయాలని ఉత్తర్వులు.ఇకపై సదరు ఉద్యోగులను టీటీడీ ఆలయాల్లో ఉత్సవాలు, ఊరేగింపులు ఇతర హిందూ కార్యక్రమాల విధులకు నియమించకూడదని అదేశం.అన్యమత ఉద్యోగులను ప్రభుత్వ శాఖలకు బదిలీ లేదా విఆర్ఎస్ ఇచ్చి బయటకు పంపాలని ఇటీవల టీటీడీ బోర్డు తీర్మానం.





## కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై, బడ్జెట్ పై నిరసన వ్యక్తం చేసిన ఏఐటియుసి, సిఐటియు నాయకులు

జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 5.పల్నాడు జిల్లా నరసరావుపేట బస్టాండ్ సెంటర్లో ఏఐటియుసి మరియు సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాల పైన మరియు బడ్జెట్ పైన ఏఐటియుసి,సిఐటియు నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్ మరియు కామినేని రామారావు, డి. శివకుమారి, ఎస్ కే సి లారీ తదితరులు నిరసన తెలియజేశారు.



## దళిత మహిళ వైద్య ఖర్చులకు కంబాల పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం

గోకవరం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 05 హార్ట్ స్ట్రోక్ వచ్చి కాలు, చెయ్యి మాట పడిపోయి, పక్షవాతం వచ్చిన దళిత మహిళా వైద్య ఖర్చులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. గోకవరం గ్రామం పాత అంబేద్కర్ కాలానికి చెందిన కుంబా రాజేశ్వరి హార్ట్ స్ట్రోక్ రావడంతో పక్షవాతం బారిన పడింది. కాలు చెయ్యి మాట పడిపోయాయి. ఆమె కుటుంబం నిరు పేదరాలు వైద్య ఖర్చుల కోసం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని దళిత యువత కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగా, తక్షణమే స్పందించిన అయన 10,000 వేలు రూపాయలు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, బీజేపీ దళిత యువత ద్వారా బాధితురాలు ఇంటికి వెళ్లి అందజేసి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ముందు, ముందు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామడి అయ్యప్ప, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, బీజేపీ దళిత యువత మందపాటి సతీష్, హర్ష, కేబుల్ రాజు, దండంగి వీరబాబు, చందు తదితరులు పాల్గొన్నారు..




## రబీ సీజన్ కు పంటనమోదు చేయించుకోవాలి.

పుల్లల చెరువు,ఫిబ్రవరి 5 జనసముద్రం న్యూస్.

రబీ 2024..2025 సీజన్ కు గాను రైతులు పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారిని పి.నిర్మలాదేవి అన్నారు.మండలంలోని శతకొడు, మర్రివేముల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా ఏవో నిర్మలాదేవి మాట్లాడుతూ,పంట నమోదు తోపాటు,ఈకేవైసి చేయించుకొని అన్ని రకాలుగా రైతులు లబ్ది పొందాలని ఆమె అన్నారు.మొక్కజొన్న పంటలో ఆశించిన కత్తెర పురుగు నివారణకు ఇమామేక్టిన్ బెంజోయెట్ 100 గ్రాములు ఎకరాకు లేదా ఫ్లూ బెండా మైండ్ 100 గ్రాములు ఎకరాకు పిచికారీ చేయాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో విఏఏ మస్తాన్,మంత్రునాయక్ పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గౌరవ్ రత్న అవార్డు అందుకున్న సయ్యద్ మెహతాజ్ బేగం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 5 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు పట్టణము నందు02/02/2025 వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ 11 వ వార్షికోత్సవం సందర్భంగా రైల్వే కోడూరు తేజ ఫంక్షన్ హాల్ నందు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ గౌరవ అవార్డ్స్ 2024-25 సంవత్సరానికి గాను సయ్యద్ మెహతాజ్ బేగం గారికి ఏపీ గౌరవ రత్న అవార్డు అందజేసిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సయ్యద్ మెహతాజ్ బేగం గారి కార్యక్రమాలను తాము ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తున్నామని ఒక ముస్లిం మహిళగా, ఒక రాజకీయ నాయకురాలిగా, ఒక సంఘ సేవకురాలుగా ఎన్నో బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తిస్తూ, సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, ముస్లిం మహిళలకు ఆదర్శంగా నిలుస్తూ, సామాజిక దృక్పథ కనబరుస్తున్నందుకు గాను ఈ పురస్కారాన్ని ఆమెకు అందజేశామని వారు తెలిపారు. ఈ పురస్కారాన్ని సయ్యద్ మెహతాజ్ బేగం గారికి అందిస్తున్నందుకు తాము ఎంతో గర్వపడుతున్నామని కమిటీ సభ్యులు తెలియజేశారు.సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ తాను ఎప్పుడూ సమాజం హితం కోసం పనిచేశానని ఇకముందు కూడా చేస్తానని, తనకిచ్చిన ఈ గౌరవం తన బాధ్యతను మరింతగా పెంచిందని సమాజంలో మహిళల పట్ల చులకన భావం ఎంతో ఉందని ఆ చులకన భావజాలాన్ని తాను రూపుమాపే విధంగా కృషి చేస్తున్నానని తద్వారా మహిళా సాధికారకతకు పెద్దపీట వేసే ప్రయత్నాలు తాను ముమ్మరం చేస్తున్నట్టు ఆమె తెలిపారు. ముస్లిం సమాజంలో మహిళలు బయటకి రావడమే గొప్ప అలాంటిది ఒక రాజకీయ పార్టీలో రాష్ట్రస్థాయి నాయకురాలిగా



కొనసాగుతూ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్లో ఆంధ్ర రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా సమాజంలో మార్పు కోసం తాను శ్రమిస్తున్నానని బడుగు బలహీన వర్గాలకు తాను ఎప్పుడూ అండగా నిలిచానని ఇకముందు కూడా నిలబడతానని సమాజంలో మార్పే తన ధ్యేయమని ఆమె తెలియజేసింది.ఈ పురస్కారానికి తనను నామినేట్ చేసినందుకు వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ మరియు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం ఆర్ అన్సారి (అడ్వకేట్) గారికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు

## దళితుల ఆడపడుచు గొంతెలమ్మ అమ్మవారి ఆలయాల అభివృద్ధికి కృషి

**అమ్మవారి పండుగకు కంబాల శ్రీనివాసరావు 45,000 వేలు రూపాయలు విరాళం.**

గోకవరం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 05: ప్రతి గ్రామంలో కూడా దళితుల ఆడపడుచు గొంతెలమ్మ అమ్మవారి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలోని ఈ నెల 7వ తేదీన నిర్వహిస్తున్న గొంతెలమ్మ అమ్మవారి పండుకకు కంబాల శ్రీనివాసరావు 45,000 వేల రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులకు మంగళవారం రాత్రి గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలోనే ఎర్రంపాలెం గ్రామంలోని గొంతెలమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకోవడం జరిగిందన్నారు. అప్పటినుంచి కూడా దళితుల ఆడపడుచు గొంతేలమ్మ అమ్మవారి ఆలయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మొట్టమొదటి సారిగా రంప ఎర్రంపాలెం గ్రామంలోని అమ్మవారి ఆలయానికి సేవ చేసే అదృష్టం కలిగిందన్నారు. ఈ అమ్మవారి పండుగను ఎంతో వైభవంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్



వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, ఉంగరాల మణిరత్నం, మందపాటి సతీష్, ఆలయ కమిటీ సభ్యులు బత్తిన రామకృష్ణ, కత్తుల వెంకటేశ్వరరావు, దళితులు పాల్గొన్నారు.

## ఎస్.కె ఫోర్స్ అకాడమీ విద్యార్థులు.. బరిలోకి దిగితే బంగారు బతకాలె

**కాకినాడలోని జేఎన్టీయూ యూనివర్సిటీలో, స్టేట్ తె కాండో పోటీలలో బంగారు పతకాలు సాధించిన.. ఎస్ కే స్పోర్ట్స్ అకాడమీ**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ ఫిబ్రవరి 5 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు లోని ఎస్కే స్పోర్ట్స్ అకాడమీ జనవరి 31 మరియు ఫిబ్రవరి 1, 2 తేదీల్లో కాకినాడ జె ఎన్ టి యు కె ఇండోర్ స్టేడియంలో ఫస్ట్ ఎన్టీఆర్ మెమోరియల్ స్టేట్ పై కాండో ఛాంపియన్షిప్ నిర్వహించడం జరిగింది ఈ పోటీలో కడప జిల్లా తైక్వాండో విద్యార్థులు పాల్గొనడం జరిగినది ప్రత్యేకంగా కడప జిల్లా రైల్వే కోడూరు లోని ఎస్.కె స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు వారిలో వై లాస్య ,ఎస్.కె మిస్ బా ఫాతిమా, రోషన్ కుమార్ రెడ్డి, డి సుప్రియ బంగారు పతకాలు సాధించారు మరియు టి యోగేంద్ర. కె నిఖిల్. వై విజ్ఞాన, సాము మాల్ తేజ్ సాధించారు అలాగే ఏ నేత్ర, శ్రీ మహమ్మద్ రహమాన్, జి గిరీష్, జి మదేహా, సి శశాంక్, పి తన్వీసర్ రెడ్డి ఎం. మౌనిస్, ఈ కేదర్ విహారి, పి పవన్ కళ్యాణ్, కాస్యం పథకాలు సాధించారు అని ఎస్.కె స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్ కోచ్ ఎస్కే మౌలా తెలిపారు తమ అకాడమీకి ఛాంపియన్షిప్ వచ్చినందుకు తమ విద్యార్థులను కోచ్ మౌలా అభినందించారు ఈ విషయం తెలిసిన పట్టణ ప్రజలు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు..



## ఇరిగేషన్ పనుల్లో దోపిడీ చేద్దామంటే కూటమి ప్రభుత్వంలో కుదరదు: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.05.నందివాడ మండలంలోనీ దోసపాడు ఛానల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే రామునిర్వహణ సక్రమంగా లేక కాలవ శిథిలావస్థకు చేరుకోవడంతో.....ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రాముకాలువలో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా...చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు సూచించిన ఎమ్మెల్యేకాంట్రాక్టర్లు అవినీతి వైకాపా మత్తు నుండి బయటకు రావాలి.... కాంట్రాక్టర్లు అవినీతి వైకాపా మత్తు నుండి బయటకు రావాలని... ఇరిగేషన్ పనుల్లో దోపిడీ చేద్దాం అనుకుంటే కూటమి ప్రభుత్వంలో కుదరదని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. నందివాడ మండలంలోని దోసపాడు ఛానల్ కాలువను ఎమ్మెల్యే రాము బుధవారం పరిశీలించారు....నెహ్రోలి డ్రాప్ నుండి ఇలపర్రు రెగ్యులేటర్ కింద వరకు రైతులు మరియు అధికారులతో కలిసి ఆయన ద్విచక్ర వాహనంపై పర్యటించారు. కాలువలో తూడు,గుర్రపు డెక్క పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండడాన్ని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాలువ నిర్వహణ పనులు అంతంతమాత్రంగా చేయడంతో దోసపాడు ఛానల్ శిథిలవస్థకు చేరుకోవడాన్ని ఎమ్మెల్యే రాము గుర్తించారు.నీటి ప్రవాహానికి అడ్డు తొలగింపు పనులు అంతంత మాత్రం గానే జరుగుతున్నాయని రైతులు ఎమ్మెల్యే రాముకు తెలియజేశారు.కాలువలో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. గుడివాడ నియోజకవర్గంలోనీ ఇరిగేషన్ కాలువల్లో తూడు,గుర్రపు డెక్క తొలగింపు పనుల్లో అలసత్వంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటానని రైతులకు ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఇరిగేషన్ మరియు డ్రైనేజీ కాలువలో పనులను డబ్బులు తెచ్చే యంత్రాలుగా గత ప్రభుత్వం మార్చేసిందని మండిపడ్డారు. వైకాపా దోపిడీకి ఇరిగేషన్ కాలువలు దారుణ పరిస్థితిలో ఉన్నాయని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలలో పనులేం చేయక్కర్లేదనే ఆలోచనతో కాంట్రాక్ట్ దక్కించుకున్న వారు... సక్రమంగా



పనులు చేయకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో దోపిడీ ఇక కుదరదని, కాంట్రాక్టర్లు డబ్బులు జేబుల్లో వేసుకోవడమే కాక నిబంధనల ప్రకారం కాలువల నిర్వహణ చేయాల్సిందేనని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు.రైతులకు మంచి జరిగేలా నీటి సంఘాలు దృష్టి పెట్టాలన్నారు. వరదల్లో దెబ్బతిన్న దోసపాడు ఛానల్ ను దిగువ వరకు ఆధునికరించి... భవిష్యత్తులో వరదలు వస్తే ముంపు సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.ఈ పర్యటనలో ఇరిగేషన్ డి.ఈ భరత్, డీ.సీ చైర్మన్లు బొమ్మన బోయిన ఏసుబాబు, యార్లగడ్డ రవి, వైస్ చైర్మన్ నంబూరి రాకేష్, డబ్ల్యూ డబ్ల్యూ ఏ అధ్యక్షుడు సురేష్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, మండల టిడిపి నాయకులు చాట్రగడ్డ రవికుమార్,ఉప్పల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సర్పంచ్ రాధాకృష్ణ,రాపూరి ఏడుకొండలు, నెరుసు నాగరాజు, డ్రైనేజీ ఏఈలు అనిల్,అరుణ్, పలువురు నీటి సంఘాల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు జ్యోతుల నవీన్ చేతులమీదుగా 50,000 విరాళం అందించిన పైల శ్రీనివాసరావు

గోకవరం. జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 5: స్థానిక రావులమ్మ నగర్ లోని జ్యోతుల నవీన్ స్వగృహంలో గోకవరం మండలం గోకవరం గ్రామానికి చెందిన జ్యోతుల నెహ్రూ అనుచరుడు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు పైల శ్రీనివాసరావు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 50,000 విరాళం ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల నవీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా పైల శ్రీనివాస రావు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సాయంగా 50 వేల రూపాయలు విరాళం అందించామని నియోజవర్గంలో మెగా డిఎస్ సీ కోచింగ్ సెంటర్ పెట్టడం, నియోజవర్గం ఆడపిల్లల పెళ్లిళ్లకు 20,000 పెళ్ళికానుక అందించడం, వరద బాధితులకు సహాయం, పాఠశాలలకు మౌలిక వసతుల వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న పౌండేషన్ కు 50,000 విరాళం అందించానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిటికల పాండు, పలివెల బాబి, కొండపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.






## గీత కులాలు కొరకు మద్యం షాపులు దరఖాస్తు గడువు పెంపు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 5ఈనెల 8వ తేదీ సాయంత్రం 5.00 లలోపు ఆన్లైన్,ఆఫ్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుఏలూరు,ఫిబ్రవరి 5:ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ,ఏలూరు జిల్లా పరిధిలో గీత కార్మికులకు కేటాయించిన మద్యం షాపులకు గాను, వీటికి సంబందించిన దరఖాస్తు తేదీని పొడిగించడం జరిగిందని, దరఖాస్తులు 08. 02. 2025 సాయంత్రం 05 గంటల వరకు ఆన్లైన్,ఆఫ్లైన్ ల్లో స్వీకరించబడతాయని జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారి అవులయ్య తెలిపారు. సంబంధిత షాపుల కేటాయింపులు 10.02.2025 వ తేదీ ఉదయం గం. 9.00 నిఎలకు లకు చలసాని గార్డెన్స్ మినీ బైపాస్, ఏలూరు నందు డ్రా తీయబడునని తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి అలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించండి : కంభంపాటి





జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 5.

మాజీ మంత్రివర్యులు ఎన్డీయే కూటమి బలపరిచిన గుంటూరు, కృష్ణా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని ఫిబ్రవరి 27న గ్రాడ్యుయేట్స్ అందరూ మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాచర్ల మాజీ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి మరియు వాసవి సేవాదళ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కంభంపాటి అనిల్ కుమార్ కోరుతున్నారు.




## ఆంధ్రప్రదేశ్ గౌరవ రత్న అవార్డు అందుకున్న రాధా, పార్నపల్లి అశ్విని రెడ్డి,



చంద్రగిరి (తిరుపతి జిల్లా) న్యూస్ ఫిబ్రవరి 5 జన సముద్రం న్యూస్

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నియోజకవర్గంలో చంద్రగిరి పట్టణం నందు02 /02/ 2025 వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ 11 వవార్షికోత్సవం సందర్భంగా ప్రతిష్టా త్మకంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ గౌరవ అవార్డ్స్ 2024-25 సంవత్సరానికి ఏపీ ఉమెన్స్ త్రైవ్ కో ఫౌండర్ రాధా, డైరెక్టర్ పార్నపల్లి అశ్వని రెడ్డి వారికి ఏపీ గౌరవ రత్న అవార్డు అందజేసిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కో ఫౌండర్స్ రాధా, డైరెక్టర్ బార్నపల్లి అశ్విని రెడ్డి వారి కార్యక్రమాలను తాము ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తున్నామని ఒక మహిళగా, , ఒక సంఘ సేవకురాలుగా ఎన్నో బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తిస్తూ, సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, మహిళలకు ఆదర్శంగా నిలుస్తూ, సామాజిక దృక్పథ కనబరుస్తున్నందుకు గాను ఈ పురస్కారాన్ని వారికి అందజేశామని వారు తెలిపారు. ఈ పురస్కారం మాకు మరింత బాధ్యత పెంచిందని రాధా, పార్నపల్లి అశ్విని రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు



## రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో ఎలక్ట్రిక్ వాహనాల ప్రతినిధులు సమావేశం.

### - ఎలక్ట్రిక్ వాహనాల ప్రాముఖ్యత పై చర్చ.

అమరావతి, జనవరి,05. జనసముద్రం

బుధవారం సచివాలయంలోని రవాణా శాఖ మంత్రి ఛాంబర్ లో మంత్రి రాంప్రసాద్ రెడ్డితో టాటా, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ అండ్ మహీంద్రా సుజన్ సంస్థల ప్రతినిధులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, వాటి ప్రయోజనాలపై మంత్రికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీలో, బ్యాటరీ ఎలక్ట్రిక్ వెహికల్స్ వంటి జీరో ఎమిషన్ వెహికల్స్ మాత్రమే ప్రమోట్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి కేంద్ర పార్టీ మీడియా ప్రతినిధి ప్రొఫెసర్ జ్యోత్స్న , సుజన గ్రూప్ సీఈవో నరేంద్ర సుజన్, ఎండీ ఆశిష్ గోయల్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన 30 లక్షల విలువచేసే.... 392 ఫోన్లు రికవరీ చేసిన కృష్ణాజిల్లా పోలీసులు





జనసముద్రం న్యూస్ మచిలీపట్నం ప్రతినిధి. ఫిబ్రవరి.05.కృష్ణా జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో చోరీకి గురైన మొబైల్ ఫోన్లను సిసిఎస్ పోలీసులు రికవరీ చేశారు. పోలీసుల రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను ఎస్పీ కార్యాలయంలో మీడియాకు చూపించారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను ఎస్పీ గంగాధర్ రావు చేతుల మీదుగా బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎస్పీ గంగాధర రావు మాట్లాడుతూ.. .ఎంఎంటీఎస్ నూతన టెక్నాలజీ ఉపయోచించి మొబైల్ ట్రాక్ ద్వారా ఫోన్ లో రికవరీ చేసినట్లు తెలియజేశారు. మొత్తం 30 లక్షలు విలువచేసే ,392 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించామన్నారు.మొబైల్ పోగొట్టుకున్న బాధితులు 9490617573 నంబర్ కి హాయ్ అని కానీ హెల్ప్ అని కానీ మేసేజ్ చేసి రిజిస్టర్ చేసుకుంటే, సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న ఫోన్ రికవరీ చేసేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ గంగాధర రావు ప్రజలకు తెలియజేశారు.

## ఆర్కే హెల్పింగ్ హాండ్స్ వారి సహకారంతో పేదలలో భగవంతుని దర్శనం

### పేదల ఆకలి తీర్చడంలో ఆర్కే హెల్పింగ్ హాండ్స్ అండ




కాశీనగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 05 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కా వారి పల్లె జాతీయ ప్రధాన రహదారి నుండి2.5కీ మీ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో పేదల ఆకలి తీర్చడంలో భగవంతుని దర్శనం పేదలలో కనిపిస్తుందని 05-02-2025 ప్రత్యేకమైన అన్నదానం జరిపించడం జరిగింది ఉదయం అందరికీ యోగ మరియు భగవద్గీత మరియు తాళాల భజన కొనసాగించి అందరిని ఆనందపరచిన భగవద్గీత బోధకులు మరియు యోగ మహిళ అధ్యాపకులు శ్రీమతి శ్రీ చల్లా .విజయ భారతి రెడ్డి అందరి చేత యోగ చేయించి అందరి నోట భగవద్గీత పలికించి అందరి చేత తాళాల ద్వారా భక్తి గేయాలను పాడించి అందరిని ఆనందపరిచిన భగవద్గీత బోధకులు చల్లా .విజయభారతి రెడ్డి వారికి అందరూ ఆనంద భాష్పాలు ద్వారా కృతజ్ఞతలు తెలిపారు అనంతరం అద్భుతమైన ప్రత్యేక అన్నదాన కార్యక్రమం ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి సహకారంతో జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేకంగా జరిపించారు ఎన్నో రకాల ఖరీదైన భోజనాలను అందరికీ వడ్డించారు ఓ ప్రత్యేకమైన పండుగ వాతావరణం కనిపించడం అందరూ ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు కృతజ్ఞతాభివందనాలు మరియు అభినందనలు తెలియజేశారుదాదాపు మూడు సంవత్సరాల నుండి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఒక భాగంగా పేదలకు ఆకలి తీర్చడంలో అండగా క్రమం తప్పకుండా ప్రతినెల దాదాపు మూడు సంవత్సరాలగా నెలలో మూడు రోజులు మూడుపూటలా అన్నదానం జరిపించడం ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం వారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి దృఢ సంకల్పం నకు దైవ సంకల్పం తోడై ఆర్కే హెల్పింగ్ హాండ్స్ అండగా నిలిచారు శాశ్వత నిత్య అన్నదానంలో ఒక భాగమై నిలిచారు దృఢ సంకల్పం నకు దైవ సంకల్పం తోడై ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం అండగా నిలిచారు ఇలాగే ఎవరైనా దాతలు వారికి తోచిన విధంగా వారంలో ఒకరోజు గానీ నెలలో ఒక రోజు గానీ సంవత్సరములో ఒక రోజు గానీ లేదా ఒక వారం రోజులు జరిపించేవారు లేదా ఒక నెల రోజులు జరిపించేవారు పుట్టినరోజులు పెళ్లిరోజులు మరి ఏ ఇతర శుభకార్యాలైన పెద్దల జ్ఞాపకార్థాలైనా పెద్దల జ్ఞాపకార్థంగా వారం రోజులు కావచ్చు నెల రోజులు కావచ్చు నెలలో వారికి తోచిన అన్ని రోజులు కావచ్చు అన్నదానం జరిపించుటకు క్రింది ఫోన్ నెంబర్లు సంప్రదించవలెను 8688529454, 9030068619, 9703105755, 8501005384, 7382868619, 9440883354, 7386101853, 8096480915, 8688069374, 7893603901

## మొదటి దశలోనే రోగ నిర్ధారణ క్యాన్సర్‌ను నిరోధించడంలో సహాయపడుతుంది




జసముద్రం న్యూస్, జ్ఞానాపురం,విశాఖపట్నం,ఫిబ్రవరి,5ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4వ తేదీని ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా జరుపుకుంటారు. న్యూ మిలీనియం కోసం క్యాన్సర్‌కు వ్యతిరేకంగా జరిగిన వరల్డ్ సమ్మిట్‌లో క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పారిస్ చార్టర్‌పై సంతకం చేసి ఈరోజు ఇరవై ఐదు సంవత్సరాలు. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంవత్సరం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నేపథ్యం "యునైటెడ్ బై యూనిక్", ఇది క్యాన్సర్‌కు వ్యతిరేకంగా సామూహిక నిబద్ధతను గుర్తు చేస్తుంది. ప్రతి రోగి యొక్క ప్రత్యేక అనుభవాలు మరియు వ్యక్తుల-కేంద్రీకృత సంరక్షణ విలువ ముఖ్యమైనది. 2050 నాటికి, క్యాన్సర్ కారణంగా కొత్త కేసులు మరియు మరణాల సంఖ్య 85% పెరుగుతుందని అంచనా వేయబడింది. వ్యాధి కారణాలు, వ్యాప్తి గురించి విద్యార్థులకు వివరించారు. అనేక క్యాన్సర్లకు నిర్దిష్ట కారణాలు లేకపోయినా, ధూమపానం, మద్యపానం, పొగాకు, జంక్ ఫుడ్స్, జీవనశైలి మరియు వాతావరణ మార్పులు నోటి, కాలేయం, ప్యాంక్రియాటిక్ మరియు జీర్ణశయాంతర క్యాన్సర్లకు కారణం కావచ్చు. డాక్టర్ కె. మాణిక్య కుమారి విద్యార్థులకు బ్రెస్ట్‌లో ఫైబ్రాయిడ్‌ల గురించి అప్రమత్తంగా ఉండాలని మరియు మహిళల్లో రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్‌లకు దారితీసే రుతుక్రమం సమస్యల గురించి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తరచుగా మామోగ్రఫీ మరియు గైనిక్ చెకప్ చేయడం వల్ల ప్రాణాంతక వ్యాధిని ముందుగానే గుర్తించవచ్చని, మెరుగైన క్యాన్సర్ స్క్రీనింగ్ సౌకర్యాలు మరియు చికిత్స యొక్క అధునాతన పద్ధతులు ఖచ్చితంగా ప్రాణనష్టాన్ని తగ్గిస్తాయి ఆమె చెప్పారు. ప్రిన్సిపల్ డాక్టర్ షైజీ పిడి, క్యాన్సర్‌పై అవసరమైన అవగాహన కల్పించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మరియు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అండర్19 మహిళప్రపంచ కప్ సాధనలో ప్రధాన పాత్ర

## పోషించిన త్రిషకు ప్రభుత్వ సహాయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసులు.



జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 5 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. ప్రపంచకప్ అండర్ -19 మహిళా క్రికెట్ టోర్నమెంట్ ను భార త్.కైవసం చేసుకోవడంలో కీలక భూమిక పోషించిన భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిషకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచి యువ ముఖ్యమంత్రి గౌ..శ్రీ రేవంత్ రెడ్డిరూ. 1 కోటి ఆర్థిక సహకారం ప్రకటించటం పట్ల భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. యువ క్రీడాకారుల ను ప్రోత్సహించు నిమిత్తం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తమ కళ్ళముందు పుట్టి పెరిగిన క్రికెట్ క్రీడాకారిణి త్రిష భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శుభాశీస్సులతో ప్రపంచ క్రికెట్ కప్ లో బౌలింగ్, బ్యాటింగ్లో సమర్థవంతంగా ఆడి ఇండియా గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన త్రిష నుఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలు అభినందిస్తు జేజేలు పలుకుతున్నారుశ్రీరామ దివ్య క్షేత్రంభద్రాచలంకు చెందిన యువతి గొంగడి త్రిష భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కోరుతున్నారు. ప్రపంచ కప్ లో గెలుపొందిన త్రిష ను ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అభినందిస్తూ ప్రభుత్వ పక్షాన కోటి రూపాయలు పారితో షికం ప్రకటించారు. ముఖ్యమంత్రితో పాటు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ వెంకట్రావు, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, త్రిష కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## ఎంఎల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించండి : పిల్లి మాణిక్యాలరావు





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 5.

ఉమ్మడి గుంటూరు - కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎంఎల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా (5-2-2025) బుధవారం జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలంలోని ముఖ్య నాయకుల సమావేశంలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలసికట్టుగా పని చేసి, కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



## విద్యార్థికి ప్రశంసల వెల్లువ

( జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 5)

మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రధమ స్థాయి బహుమతి పొందిన పెద్దపాపయ్య పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన పాకాల యశ్వంత్ రెడ్డిని ఆ పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనురాధ విద్యార్థిని అనునిత్యం గైడ్ చేసి మండల స్థాయిలో ప్రధమ స్థానం లో నిలిపిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు ఆవుల పద్మశ్రీ ని ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుగుణ, ఆవుల పద్మశ్రీ, బేతి తిరుపతి రెడ్డి,మందుల వెంకట రమణారెడ్డి, మావిడాల సతీష్ కుమార్, ఎర్రి శ్రీనివాస్ రెడ్డి, మంద రమేష్ బాబు,దూడ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులు చెల్లించాలని సర్పంచులు సచివాలయం ముట్టడికి పిలుపు.

జనసముద్రం న్యూస్ హన్మకొండ ఫిబ్రవరి5:

పెండింగ్ బిల్లులు చెల్లించాలని తాజా మాజీ సర్పంచులు నేడు రాష్ట్ర సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు ఈ నేపథ్యంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులచే అక్రమంగా బి ఆర్ ఎస్ తాజా మాజీ సర్పంచ్ లను అరెస్ట్ చేశారు వీరిలో సూరారం తాజా మాజీ సర్పంచ్ కుర్ర సాంబమూర్తి వీరణరాయణపూర్ తాజా మాజీ సర్పంచ్ చదిరం వసంత నాగేశ్వర్ కోతులనడుమ తాజా మాజీ సర్పంచ్ బోయినపల్లి రజిత దేవేందర్ రావు శాంతినగర్ తాజా మాజీ సర్పంచ్ బాసాని మేరీ రాయపురెడ్డి ఇందిరానగర్ తాజా మాజీ సర్పంచ్ కదారి రమాదేవి ప్రసాద్ లను అరెస్ట్ చేశారు



## విద్యార్థుల సంక్షేమంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్త

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 05

విద్యార్థుల సంక్షేమంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్త అన్నారు. మంగళవారం జిల్లాలోని గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం పథకం విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు అంశాలపై వివరాలు తెలుసుకునేందుకు దాదాపు 40 పాఠశాలల ఉపాధ్యాయులకు వీడియో కాల్ చేశారు. ఈ సందర్భంగా ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని విద్యారంగా అభివృద్ధిలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడం కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నూతన మెనూ ప్రకారం పోషక విలువను కలిగిన ఆహారాన్ని అందించడంతోపాటు నాణ్యమైన విద్య బోధన దిశగా చర్యలు తీసుకుంటుందని ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తూ ప్రతి విద్యార్థికి మంచి భవిష్యత్తు అందించే దిశగా తమ వంతు బాధ్యత నిర్వహించాలని తెలిపారు.



## ఇంధన్ పల్లి రేంజ్ పరిధిలోని అడవిలో కొంత భూమిని పశువుల మేత కొరకు కేటాయించమన్న ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్

జనసముద్రం న్యూస్ జన్నారం మండలం

ఫిబ్రవరి 5 బుధవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఇంధన్ పెల్లి పరిధిలో ఇంధన్ పల్లి రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ మాట్లాడుతూ కంపార్ట్ నంబర్ 234.235. ఇంధన్ పల్లి 238.239.240.నాయకపు గూడ గ్రామాలకు దాదాపుగా 1850 ఎకరాల భూమిని అటవీ భూమిని వారికి గతంలో కేటాయించాం వారికి కేటాయించిన అటవీ భూమిలోనే పశువులను మేపుకోవాలని ఇతర కం పార్ట్ లోకి రాకూడదని అందులో వందల కోట్ల రూపాయలు పెట్టి వన్యప్రాణుల కొరకు గ్రాస్ ప్లాంట్లు ఏర్పాటు చేసినామని ఇది గమనించి ప్రజలు వారికి కేటాయించిన అటవీ భూమిలోనే మేపుకోవాలని ఇంధన్ పల్లి ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ సూచించారు

# నేరెడ్ మెట్ డిఫెన్స్ కాలనీలో హైడ్రా ఉదంతం స్థానికుల ఆగ్రహం




మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 05: నేరెడ్మెట్ డిఫెన్స్ కాలనీలో హైడ్రా అధికారుల జోక్యం స్థానికులను తీవ్ర ఆగ్రహానికి గురి చేసింది. సొసైటీ భూముల్లో హైడ్రా చొరబాటుకు వ్యతిరేకంగా అక్కడి నివాసితులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.హైడ్రా అధికారుల చర్యలపై ప్రజల ఆందోళనడిఫెన్స్ కాలనీలోని కొన్ని ప్లాట్ల విషయంలో హైడ్రా అధికారులు హడావుడి చేస్తున్నారు. తమకు హక్కులు లేని భూముల్లో జోక్యం చేసుకోవడమేంటని స్థానికులు హైడ్రా అధికారులను ప్రశ్నిస్తున్నారు. "సొసైటీ భూముల్లో మీకేం పని?" అని నిలదీశారు.హైడ్రాకు ప్రైవేట్ భూములతో ఏమిటి సంబంధం?లీగల్ హక్కులు ఉన్న భూముల్లో హైడ్రా జోక్యం ఎందుకని ప్రశ్నిస్తున్నారు బాధితులు. ప్రభుత్వ భూములను, చెరువులను, పార్కులను కాపాడాల్సిన హైడ్రా ప్రైవేట్ భూముల్లోకి ఎందుకు వస్తుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కొత్తగా ఎన్నికైన కమిటీపై ఆరోపణలుఈ వివాదంలో కొత్తగా ఎన్నికైన సొసైటీ కమిటీ పాత్రపై పాత కమిటీ సభ్యులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. "పాత కమిటీ కాలంలో ఎలాంటి సమస్యలు రాలేదు. కొత్త కమిటీ అనవసరమైన ఫిర్యాదులు హైడ్రాకు ఇచ్చి తమను ఇబ్బందులు పెడుతోందని భాదితులు ఆరోపించారు.ఇప్పుడున్న సొసైటీ సెక్రటరీ నాగేశ్వరావు సొసైటీ నిబంధనలకు విరుద్ధంగా కొంత స్థలాన్ని ఆక్రమించుకుని కమర్షియల్ గా వేరే వ్యక్తులకు అద్దెకు ఇచ్చాడని దీనిపై తాము ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశామని అవసరమైతే కోర్టుకు కూడా వెళ్తామని హెచ్చరించారు. న్యాయపరంగా పోరాటానికి సిద్ధమైన బాధితులుఈ పరిణామాలపై బాధితులు తీవ్ర



అసంతృప్తి వ్యక్తం చేశారు. "మా హక్కులను కాపాడుకోవడానికి మేము చట్టపరంగా పోరాడతాం" అని స్పష్టం చేశారు. ఈరోజు జరిగిన ప్రెస్ మీట్‌లో బాధితులు తమ ఆవేదనను వెలిబుచ్చారు.ఈ ప్రెస్ మీట్‌లో బాధితులతో పాటు పాత సొసైటీ కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు. త్వరలోనే ఈ వివాదం మరింత పెద్దదిగా మారే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కాలనీ వాసులు, మాజీ సొసైటీ మెంబర్లు, బాధితులు తెలంగాణ ఓబీసీ సెల్ చైర్మన్ ఆవుల రాజు యాదవ్, బిజెపి నాయకులు ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులుకాపాడాలి - ఎమ్మార్వో కు వినతి

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 05ఉట్నూర్ మండలంలోని లింగోజి తండా, శ్యామ్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు కాపాడాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి సెడ్మకి రామారావు డిమాండ్ చేశారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు కలిసి తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ కి మెమొరండం అందించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ శ్యామ్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో కొంతమంది ఆక్రమణదారులు ప్రభుత్వ భూమిని చదును చేసి అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. అదేవిధంగా లింగోజి తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 79 లో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో భూ బదలాయింపు చట్టం, పీసా చట్టం ఉన్నప్పటికీ కొంతమంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని తక్షణమే వాటిపై చర్యలు తీసుకుని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్క ఓ మేష్, మరప శంభు,ఆత్రం మారుతి,అర్క గంగారాం,కనక జైవంతరావు,వెడ్మ శేఖర్, అర్క విజయ్ కుమార్, ఆరే భీమన్న తదితరులు ఉన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమ టీ షర్ట్ ను ఆవిష్కరించిన గోలి పింగల్ రెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి. 05)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మాధురి నర్సింగరావు మాదిగ ఆధ్వర్యంలో "లక్ష డప్పులు వెయ్యి గొంతులు" కార్యక్రమ టీ షర్ట్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ సందర్భంగా పింగల్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకై 30 ఏళ్లుగా పోరాడుతున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకై సానుకూలంగా ఉన్నారని తెలియజేశారు."చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,నెల్లుట్ల సుధాకర్,ఉప్పలంచి శ్రీకాంత్,సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి సోమారం చంద్రయ్య,సోమారం శంకర్,చిలుకమారి బసవయ్య,మద్దూరి జంగయ్య,మాజీ ఎంపీటీసీ గూడూరు బింగి అలివేలు మంగ శ్రీనివాస్,దేవరకొండ శ్రీనివాస్ ,పొట్ట నరసింహ,దళిత రత్న అవార్డు గ్రహీత మంచాల నరహరి,మంచాల అనిల్ కుమార్,మొగిలిపాక సత్తయ్య,పొట్ట వెంకటేశ్వర్లు,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి పొట్ట మహేష్,దేవరకొండ రమేష్,మునిగల కృష్ణ,గోస్కొండ మహేష్,మద్దూరి సుదర్శన్,బింగి నరసింహ,బింగి మైపాల్,జైరిపోతుల నరసింహ,బింగి కుమార్,కడిగళ్ల బాబు,పేరుమల పరమేష్,పొట్ట నరసింహ,మంచాల దామోదర్ మరియు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సువాలి ఉద్యోగులను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలి -బట్టుపల్లి అనురాధ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి. 05)

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని సువాలీ ఎస్టేట్లో జ్యుక్షియో డేటా కన్సోలేషన్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 900 మంది ఉద్యోగస్తులను అకారణంగా సంస్థ యజమాన్యం తొలగించడం దారుణమని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు.బుధవారం ఉద్యోగస్తుల సమస్యలను స్థానిక అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు వినతి పత్రం ద్వారా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ యజమాన్యం ఉద్యోగస్తులను మహిళలు అని చూడకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ ఎలాంటి నోటీసులు లేకుండా వారిని ఉద్యోగం నుండి తొలగిస్తున్నామని బలవంతంగా సంతకాలు చేయించి వారి మెయిల్ పాస్వర్డ్ లను తీసుకొని స్వచ్ఛందంగా ఉద్యోగాలను విరమిస్తున్నట్లు రాతపూర్వక ఒప్పంద పత్రాలను తయారు చేసి ఉద్యోగస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు.వెంటనే యజమాన్యంపై చట్టరీత్యా ఉద్యోగస్తులకు రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలను కల్పిస్తూ తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.వీరితోపాటు పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్,డివైఎఫ్ఐ నాయకులు షేక్ రియాజ్, సాజిద్,సోహెల్,ఫయాజ్,ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్రం, ఎస్సీ వర్గీకరణ సంచారజాతుల బేడ బుడగజంగాల కులానికు అభివృద్ధికి నాంది

### పింగ్రాల రాందాసు టీపీసీసీ ఓబీసీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 5

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీ సాక్షిగా ఆమోదించిన శుభ సందర్భంగా మహబూబాద్ జిల్లా కేంద్రంలో బేడా బుడగ జంగాల కాలనీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా టిపిసిసి ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింగ్రాల రాందాసు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల అభివృద్ధికై పనిచేస్తూ ఉన్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మని, ఎస్సిలో అట్టడుగు సామాజిక వర్గానికి చెందిన సంచార జాతుల బేడ బుడగ జంగం కులాము జనాభాలో లక్షకు పైగా ఉన్న వీరికి ఎస్సీ రిజర్వేషన్ ఉన్నప్పటికీ అయినా సామాజికంగా రాజకీయంగా,విద్య,ఉద్యోగ, ఆర్థికంగా వెనుకబడిన కులం, బుడగ జంగాల కులం మొదటి వరుసలో ఉంటది ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, వర్గీకరణ చేయడం బెడ బుడగ జంగం కులానికి ఒక వారం అని మాట్లాడడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్నవారువెంకటేష్,యాదగిరి,సమ్మయ్య,లక్మి,లత తదితరులు పాల్గొన్నారు..

## కేజీవిబి నెల్లికుదురు వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 5 మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో ఉన్న కస్తూరిబా గాంధీ విద్యాలయం (కేజీవిబీ) వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఆయన వసతి గృహంలోని కిచెన్ షెడ్డు, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్, స్టోర్ రూమ్, పరిసరాలను పరిశీలించారు,ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన, ఆహారాన్ని అందించాలని సూచించారు, స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తూ ఉండాలని, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు, విద్యార్థుల యొక్క మానసిక, ఆరోగ్యం స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు, మానసిక వికాస తరగతులను నిర్వహించాలని తెలిపారు,వసతి గృహంలోని పరిసరాలలో ప్రతినిత్యం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు,భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ వంటలు సిద్ధం చేయాలన్నారు,మండల ప్రత్యేక అధికారులు వారి సాధారణ పర్యటనలో భాగంగా అన్ని వసతి గృహాలను సందర్శించాలని సూచించారు, విద్యతోపాటు క్రీడలు, మానసిక వికాసంపై మంచి ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కేజీబీవీ ప్రిన్సిపల్ ఇల్లందుల సుమలత, సిబ్బంది పాల్గొన్నారు.




## వర్కింగ్ జర్నలిస్ట్స్ అఫ్ ఇండియా మేడిపల్లి మండల కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా కూరెళ్ల ఉపేందర్,ప్రధాన కార్యదర్శిగా వావిలాల చంద్రశేఖర్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి. 05)జనసముద్రం న్యూస్ మేడిపల్లి:-వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) మేడిపల్లి మండల అడహాక్ కమిటీ కార్యవర్గాన్ని ప్రకటించారు. బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్,రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు కరుణాకర్,రాష్ట్ర కార్యదర్శి ప్రమోద్ కుమార్ తదితరుల పర్యవేక్షణలో మేడిపల్లి మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో సభ్యుల ఏకాభిప్రాయం మేరకు మేడిపల్లి మండల అధ్యక్షుడిగా కూరెళ్ళ ఉపేందర్,ప్రధాన కార్యదర్శిగా వావిలాల చంద్రశేఖర్, కోశాధికారిగా శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వీరితో పాటు ఉపాధ్యక్షులుగా చంద్ర శేఖర్,సురేష్ చౌదరి,సంయుక్త కార్యదర్శిగా నందీశ్వర్,కార్యనిర్వాహక కార్య దర్శిగా వెంకన్న ఎన్నికయ్యారు.శంకరాచారి,ప్రవీణ్,నరేందర్,కిరణ్ నాయక్,ఎంఎస్ జార్జ్, ప్రకాష్, రత్నకుమార్, దీపక్,కృష్ణ,ఎల్లేష్ తదితరులు ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నుకు న్నారు. నూతన కార్యవర్గాన్ని అభినందించిన రాష్ట్ర కమిటీ ప్రతినిధులు వారిని ఘనంగా సన్మానించారు.

# కేంద్ర బడ్జెట్ రైతు కార్మిక ప్రజా వ్యతిరేకమైనది. కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టే విధంగా ఉంది ఎస్ కే యం విమర్శ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 5

మహబూబాబాద్ పట్టణ పరిధిలోకేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ రైతు కార్మిక ప్రజా వ్యతిరేకమైనది కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టే విధంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలమైనటువంటి బడ్జెట్ గా ఉందని బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం జాతీయ పిలుపులో భాగంగా మహబూబాబాద్ పట్టణం లోని తహసిల్దార్ కార్యాలయం ముందు రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బిల్లు పత్రాలను దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం జిల్లా కన్వీనర్ కామ్రేడ్ గుజ్జు దేవేందర్ అధ్యక్షత వహించగా వక్తలుగా ఏఐపీకేయు రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ చిన్న చంద్రన్న ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేక వీరన్న ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సనప పోమ్మయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగయ్య బి.కె.యు జిల్లా కార్యదర్శి చింత కుంట్ల వెంకన్న టి యు సి ఐ జిల్లా కార్యదర్శి బిల్లా కంటి సూర్యం ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఎస్కే మదర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ బిల్లుల లో కార్పొరేట్ శక్తులకు దోచిపెడు తూ రైతు కార్మిక ప్రజావ్యతిరేక బిల్లు గా తీసుకు వచ్చిందని వారు మండిపడ్డారు రక్షణ రంగానికి 681210 కోట్లు అధిక నిధులు కేటాయించిందని వ్యవసాయ రంగాన్ని 1,71 437 కోట్లు చిన్నచూపు చూస్తూ అతి తక్కువ కోట్లు మాత్రమే కేటాయించిందని అదేవిధంగా వైద్య రంగానికి 98311కోట్లు




కేటాయిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలే సిందని విద్యారంగానికి 1,28,650 కోట్లు కేటాయించి పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ బిల్లులను పునర్ సమీక్షిస్తూ వ్యవసాయ రంగానికి విద్యారంగానికి వైద్య రంగానికి తగిన విధంగా ప్రజా అనుకూలమైన బిల్లును తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల నాయకులు ఎస్.కె తాజ్ పాషా ముంజంపల్లి వీరన్న గునిగంటి రాజన్న మైనం యాకయ్య సమ్మెట రాజమౌళి ఉమాగాని సత్యం భాస్కర్ రెడ్డి ఎస్కే బాబు దుడ్డేల రామ్మూర్తి చింత వెంకన్న తోకల వెంకన్న ఎండి జబ్బర్ నూకల మురళి పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు,కార్మిక,వ్యవసాయ కూలీల వ్యతిరేక బడ్జెట్ ను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించండి

## -ప్రజా సంఘాల పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.05)జనసముద్రం న్యూస్ భువనగిరి:-కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు,కార్మిక,వ్యవసాయ కూలీల వ్యతిరేక బడ్జెట్ ను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించి ప్రజలందరికీ ఉపయోగపడే బడ్జెట్ కోసం పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.ఇమ్రాన్,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ,సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పండు పిలుపునిచ్చినారు. బుధవారం రోజున భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర సంయుక్త కిసాన్ మోర్చా,కార్మిక,కర్షక,వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా,బడ్జెట్ వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పాలనలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతుందని మరోపక్క రైతు వ్యతిరేక విధానాల వల్ల గిట్టుబాటు ధర లేక,పండిన పంటను కొని నాథుడు లేక రైతుల ఆత్మహత్యలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు.రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర కోసం చట్టం చేయాలని,పంట రుణాలన్నింటిని మాఫీ చేయాలని దేశవ్యాప్తంగా డిమాండ్ చేస్తూ ఉంటే వాటి గురించి కనీసం బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం అత్యంత దారుణమని వారు విమర్శించారు.ప్రధానంగా దేశవ్యాప్త నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వ,ప్రైవేటు రంగాల్లో పరిశ్రమల రూపకల్పనకు ఉపాధి పెంచే చర్యలు చేపట్టకపోవడం,మరోవైపు కార్పోరేట్లకు అనేక రాయితీలు ప్రకటిస్తూ బడ్జెట్ ని రూపొందించడం ప్రభుత్వం యొక్క కార్పొరేట్ అనుకూల విధానాన్ని సూచిస్తున్నది అన్నారు.జాతీయ ఉపాధి హామీ లాంటి పథకాలకు నిధులను పెంచకుండా ప్రభుత్వం తగ్గించుకుంటూ పోతున్నది.కనీసం సంవత్సరానికి 200 రోజుల పని,రోజుకు 600 రూపాయలు కూలీని ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న పట్టించుకోవడంలేదని అన్నారు.కార్మికుల పైన అనేక భారాలు మోపుతూ చట్టాలను మారుస్తూ కనీస వేతనాలు,సంక్షేమము,లేబర్ కోట్ల




రద్దు విధానము లాంటి గురించి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తూ పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు రూపొందిస్తుందని విమర్శించారు.మరొక పక్కా మోడీ ప్రభుత్వం యొక్క అప్పులు ప్రభుత్వ బడ్జెట్ను మించిపోయాయని,ఈ అప్పులు కార్పొరేట్ల రుణాల మాఫీ కోసం,వారి సంక్షేమం కోసం కాదా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తక్షణమే రైతు,కార్మిక,వ్యవసాయ కూలీ,వృత్తిదారుల,సమస్త ప్రజా అనుకూల బడ్జెట్ గా మార్చవలని వారు డిమాండ్ చేశారు.విధానాలు ఇలానే కొనసాగితే పోరాటాలు ఉధృతం చేస్తామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ,ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గానబోయిన వెంకటేశ్,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి,ఆయా ప్రజా సంఘాల నాయకులు సామల శోభన్,సామల భాస్కర్,మాదుగుల స్వామి, జహంగీర్, రామకృష్ణ, ఆంజనేయులు,కొండాపురం నరసింహ,వీర రాజు తదితరులు పాల్గొన్నారు.

# 50 ఆకుల తునికాకు కట్టకు రూ.6/- చెల్లించాలి.

**కాంట్రాక్టర్లకు సముచితమైన రేట్లకు టెండర్లను కేటాయించాలి.**

**సకాలంలో ప్రూనింగ్ పనులు చేపట్టాలి.**

**సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కా,, అశోక్ డిమాండ్.**

మహబూబాబాద్: జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 5

మహబూబాబాద్ జిల్లా లోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 సీజన్లో తునికాకు సేకరణకు కాంట్రాక్టర్లను ఆహ్వానించి టెండర్లు వేసి వెంటనే పూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు. 50 ఆకులతో కూడిన కట్టకు రూ.6/- ప్రభుత్వ ధరగా నిర్ణయించాలని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్నేండ్లుగా పెండింగులో వున్న బోనన్ను ఆకుసేకరణకు ముందే ఆదివాసులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తునికాకు కూలీలకు రావాల్సిన బోనస్ డబ్బుల చెల్లింపులలో అవకతవకలు, అవినీతి, అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చాయి. వీటిపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తునికాకు రేటును పెంచడం ద్వారా కూలీలు ఆకు టార్గెట్ను పూర్తిచేయడంతో పాటు, కూలీలకు ప్రభుత్వానికి, కాంట్రాక్టర్లకు ఆదాయం పెరుగుతుందన్నారు. బహుళ ఆదాయలకు అవకాశం వున్న తునికాకు సేకరణకు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. తునికాకు సేకరణ సందర్భంలో సంభవించే అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, అలాగే ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ కోరుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆదివాసీలు, గిరిజనులు పేద ప్రజలు తునికాకు సేకరణపై



ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయం తర్వాత రెండవ ఆదాయం తునికాకు సేకరణే. తెలంగాణ రాష్ట్రంలో 196 యూనిట్లు వున్నాయి. ఆకు కొరతగా ఏర్పడుతున్న నేటి పరిస్థితుల్లో తునికాకు కోతకు సంబంధించిన అన్ని పనులకు కూలీరేట్లు, ఉల్టా, పల్టా రేట్లు, కల్లెదార్లు, గిర్దావర్ల జీతాలు, లోడింగ్ అన్ లోడింగ్ వంటి అన్ని రకాల పనులకు, స్త్రీ-పురుషలకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి: శ్రమకు తగ్గట్లుగా ప్రభుత్వమే రేట్లు పెంచాలి, అమలు చేయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.



# ఏఐటీయూసీ అనుబంధ హమాలి కార్మికులకు దీపావళి బోనస్ డబ్బులు ఇవ్వాలని మిల్లు ప్రధాన గేట్ దగ్గర నిరసన ఆందోళన

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 5 మహబూబాబాద్ పట్టణం లోని "గిల్డ మోడ్రన్ దాల్ ఆయిల్ మిల్" ప్రధాన గేటు దగ్గర ఏఐటీయూసీ అనుబంధ హమాలి కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ మిల్లు ఏర్పడిన నాటి నుండి హమాలి కార్మికులు పనులు చేసుకుంటూ వస్తున్న సందర్భంగా ప్రతి సంవత్సరం దీపావళి బోనసులు యాజమాన్యం ఇచ్చేవారున్నారు గత సంవత్సరంలో ఇవ్వకపోగా లేబర్ కార్యాలయానికి వెళ్లమనగా అక్కడికి వెళ్లిన సందర్భంగా లేబర్ అధికారి యాజమాన్యాన్ని పిలిచి బోనస్తులు ఇవ్వడం జరిగిందన్నారు ఈ సంవత్సరం కూడా అన్ని మిల్లులకు సంబంధించిన వాళ్ళు దీపావళి బోనస్ లు ఇవ్వగా ఈ మిల్లు యాజమాన్యం ఇవ్వకపోగా మళ్లీ లేబర్ కార్యాలయానికి వెళ్లమనగా అక్కడ ఉన్నటువంటిఅధికారులకు తెలుపగా అధికారులు చెప్పిన కానీ యజమాని వినిపించుకోకపోగా రెండు మూడుసార్లు అధికారులకు వినతి పత్రం ఇచ్చి ముందస్తుగా సమ్మె నోటీసు యజమానితో పాటు సంబంధిత అధికారులకు కూడా ఇచ్చి మా సమస్యను పరిష్కరించకపోతే సమ్మె నిర్వహిస్తాం అని చెప్పడం జరిగిందన్నారు అయినా కానీ నేటి వరకు దీపావళి బోనసుల విషయంలో యాజమాన్యం ఆలోచించకపోవడంతోటి కార్మికులు సమ్మెచేయవలసిన పరిస్థితి వచ్చింది అన్నారు మహబూబాబాద్ పట్టణంలో ఉన్నటువంటి అన్ని మిల్లు యజమానులు ఇచ్చినప్పుడు మీరు ఆపడం సరైనది కాదన్నారు బోనస్ డబ్బులు ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించకపోవడంతో సమ్మె కొనసాగిస్తామని వారన్నారు లేబర్ ఆఫీసు సంబంధిత అధికారులైన స్పందించి హమాలి కార్మికులకు బోనస్ డబ్బులు ఇప్పించాలని అధికారులను కోరారు........... కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి . రేషపల్లి నవీన్. సుంచు ముత్యాలు. చెక్కల సోమయ్య. కర్పూర రామ్మూర్తి. ఈసాల రామ్మూర్తి. వంకాయల నరసింహ.. పెసర దేవేందర్. పి నారాయణ. ఖాయం రమేష్. కాయం నరసింహ. పెరుగు కుమార్ వెలుగు శ్రావణ్. జలగం ప్రవీణ్. ఆబోతు అశోక్. చిలువేరు వికాస్ హర్షవర్ధన్ మేక వెంకటేష్ వేణు తదితరులు పాల్గొన్నారు



# డిండిలో ఘనంగా రథసప్తమి వేడుకలు

జనసముద్రం ఫిబ్రవరి 05: డిండి :-నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రతి ఏటా నిర్వహించుకునే రథసప్తమి వేడుకలలో భాగంగా ఆదివారం శ్రీదేవి,భూదేవి సహిత శ్రీ చెన్నకేశవ స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన కంపిలి అంజమ్మ కూతురు-అల్లుడు ఎన్.రజిత-రఘు పుణ్యదంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.బుధవారం ఉదయం శ్రీ చెన్నకేశవ స్వామివారి రథోత్సవము (తేరు) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి రథాన్ని పూలు,తోరణాలతో అలంకరించి ఆలయ కమిటీ,గ్రామ పెద్దలు,ప్రజల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి భాజాభజంత్రీల నడుమ గ్రామంలోని పురవీధుల గుండా స్వామివారి రథాన్ని లాగారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు హనుమాన్ల కేశవులు,పురోహితులు అజయ్ శర్మ,గ్రామ ప్రజలు,చిన్నారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.







# టైగర్ రిజర్వాయర్ నిబంధనలు ఎత్తివేయాలంటూ జన్నారం మండలంలో అఖిల సంఘుల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

జనసముద్రం న్యూస్ జన్నారం మండలం

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో నేడు అఖిల పక్ష సంఘాల ఆధ్వర్యంలో కవ్వాల్ అభయారణ్యం పేరుతో టైగర్ రిజర్వ్ ఉందని రాత్రి 9 నుండి ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు విధిస్తూ జనాలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఈ కవ్వాల్ టైగర్ జోన్ లోని ఆంక్షలు ఎత్తివేసే ఈ రహదారి నుండి గూడ్స్ వెహికల్ లకు పర్మిషన్ ఇవ్వాలని జన్నారం మండల ప్రజలు వాపోయారు అనంతరం జన్నారంలోని వివిధ షాపులకు సంబంధించిన యజమానులు స్వచ్ఛందంగా నేడు బందును విజయవంతం చేశారు




# సకాలంలో పనులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించండి ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.05)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మరియు నూతనంగా విలీనమైన గ్రామాలకు తెలియజేయునది ఏమనగా! ఇంటి పన్నులు,నల్ల బిల్లులు,ట్రేడ్ లైసెన్స్ ల ఫీజులు సకాలంలో చెల్లించండి.చెల్లించని యెడల మున్సిపల్ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోబడును.సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.



# ఆటో యూనియన్ ఏర్పాటు

చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి చౌరస్తాలో బుధవారం ఆటో యూనియన్ సంఘాన్ని ఆ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చేన్నగోని సిద్ధిరాములు గౌడ్, ఉపాధ్యక్షుడిగా మహిపాల్, ప్రధాన కార్యదర్శిగా బన్సీలాల్, రూట్ లీడర్గా ఎల్ల స్వామి, కోశాధికారిగా శ్రీనివాస్, కార్యదర్శిగా శివకుమార్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# సహకార సంఘంలో రైతుల సొమ్ము మాయం తప్పుచేసినట్లు రిజువైతే కఠిన చర్యలు తీసుకుంటాము - చైర్మన్

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఫిబ్రవరి 5 మెదక్ జిల్లా:

చిన్నశంకరంపేట మండలం మడూరు సహకార సంఘంలో సిబ్బంది సంఘం పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 18 మంది రైతుల పేరుపై మరో ఖాతాను తెరిచి లోను తీసుకున్నట్లు రైతుల ఆరోపించారు. ప్రభుత్వం అందించే రుణమాఫీ జాబితాలో తమ పేరు రాకపోవడంతో సహకార సంఘం కు పలుమార్లు వచ్చి ఆరా తీయగా అసలు విషయం బయటపడిందని రైతులు తెలిపారు. సుమారు 11 లక్షల రూపాయల లోను సొమ్మును సిబ్బంది తీసుకున్నట్లు రైతులు తెలిపారు. సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో రైతులు అక్కడ నుంచి వెళ్లిపోయారు. సోమవారం సహకార సంఘానికి వచ్చి సిబ్బంది, రైతులతో మాట్లాడి రైతుల సమస్యను వెంటనే పరిష్కరిస్తానని, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సిబ్బంది అవినీతికి పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేస్తానని అన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం06, ఫిబ్రవరి,2025

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీకి తప్పుడు లెక్కలు చూపించారని ఆగ్రహం వ్యక్తం చేసిన తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ గంగాధర్



జనసముద్రం న్యూస్ జన్నారం మండలం:
రాష్ట్ర ప్రభుత్వం నిండు అసెంబ్లీ వేదికగా తప్పుడు లేక్కలను విడుదల చేయడ న్ని తీవ్రంగా వ్యతరేకిస్తున్న౦
కాంగ్రెస్ ప్రభుత్వం నేతకనిల ఆగ్రహాని కి గురిక తప్పదు మానేతకాని సమాజాన్ని కేవలం 133072గా చూపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం నేతకని మహర్ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్ నిన్న రాష్ట్ర ప్రభుత్వం నిండు అసెంబ్లీ వేదికగా తప్పుడు లెక్కలతో కూడిన “కులాల జనాభా జాబితా” విడుదల చేయడాన్ని తెలంగాణ నేతకాని మహార్ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్ తీవ్రంగా ఖండించారు. నేతకాని సమాజాన్ని కేవలం 1,33 072 గా లెక్కలు వేయడంలో రాజకీయ కుట్ర ఒక కుటుంబం చేసిన కుట్ర వుందని తెలిపారు. వాస్తవలెక్కలను విడుదలచేస్తే విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో మన వాటాను మనకు కల్పించాల్సి వస్తుందని దురుద్దేశంతో తప్పుడు లెక్కలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ధ్వజమెత్తారు. సోదర కులాలు మాపట్ల అణచివేత ధోరణి ప్రదర్శిస్తూ నేడు జనాభాలో మమ్ములను సజీవసమాధి చేయడాన్ని నిరసిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే పెద్ద సంఖ్యలో నేతకాని మహార్ మిత్రులు చైతన్యమై గ్రామ గ్రామాన మన జాతి ప్రజాప్రతినిధులు, మేధావులు, ఉద్యోగులు కుల సంఘాల నాయకులతో కూడిన అస్తిత్వ పోరాటానికి సిద్ధ కావాలని తెలిపారు.
రానున్న రోజుల్లో ఐక్య ఉద్యమాలకు నేతకనిలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారూ

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని మరోసారి గెలిపించాలి



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
వరంగల్ నల్గొండ -ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి స్థానిక పెన్షనర్స్ భవన్ లో ప్రెస్ మీట్లి ఏర్పాటు చేయడం జరిగింది
ఈ సందర్బంగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వం విద్యా పరిరక్షణ కోసం కృషిచేయడం జరిగిందని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునీచ్చారులి. విద్యారంగములో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, గురుకుల,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, ఉచిత ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, కెజిబివి ఉపాధ్యాయులకు సమ్మె కాలం వేతనం ఇవ్వాలని, కనీస స్కేల్ ను అమలు చేయాలనీ, వారి సర్వీస్ ను రెగ్యులర్ చేయాలనీ ఈ సందర్బంగా ప్రభుత్వాన్ని కోరారు
ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, మోడల్ స్కూల్ రాష్ట్ర ప్రధాన బాధ్యులు సిలవేరు మహేష్లిజిల్లా కార్యదర్శులు జి వి రమణా రావు, జి. బాలయ్య, పి సుదర్శన్ రెడ్డి,సంగు వనిత, కె వెంకన్న, ఐ. సంజీవ రెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, కె. గోపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులు అరెస్ట్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
జనసముద్రం న్యూస్,(ఫిబ్రవరి.05)
ఘట్కేసర్ లోని ఇడబ్ల్యూఎస్ కాలనీలో మంగళవారం రోజున అర్ధరాత్రి ఏడుగురు వ్యక్తులు నగదు పందెంలో పెట్టి తీన్ పత్త పేకాట ఆడుతున్నారని సమాచారం రాగ,అందుబాటులో ఉన్న సిబ్బంది అట్టి ఇంటిపై రైడింగ్ చేసి అట్టి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని,లక్ష అరువై తొమ్మిది వేల రూపాయలు,మొబైల్ ఫోన్స్ ను,ప్లేయింగ్ కార్డ్స్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.05)
జనసముద్రం న్యూస్ నాగారం మున్సిపాలిటీ:-కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి 26వ తారీకు రోజు భరతమాతకు హారతి అనే కార్యక్రమంలో భాగంగా బోటు ప్రమాదంలో మరణించినటువంటి నాగారం పురపాలక సంఘంలోని అజయ్ ఇంటికి బుధవారం రోజున వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.
వారి కుమారుడ్ని తీసుకురాలేను కానీ వారికి ఎటువంటి సాయం అయిన చేయడానికి ముందు ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి,నాగారం మాజీ కౌన్సిలర్ బీజ్జ శ్రీనివాస్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారమే లక్ష్యంగా పద్మశాలీలలు




జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
పద్మశాలి సంఘం జిల్లా కార్యాలయం లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి మాట్లాడుతూ 09.03.2024 నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరగనున్న పద్మశాలి మహాసభలు విజయవంతం చేయాలని కోరారు, అలాగే కుల గనులలో పద్మశాలీలు కీలకపాత్ర పోషించారు రానున్న అన్ని కార్యక్రమాల్లో పద్మశాలీలు రాజ్యాధికారం చేపట్టాలని కోరారు.
ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం శ్రవణ్ కుమార్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొప్పెరి హరి శంకర్,
యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీధర్ కోశాధికారి శ్రీరామ్ సత్తయ్య ఉపాధ్యక్షులు బింగి వైకుంఠం గౌరవ అధ్యక్షులు వంగరి బాల నరసయ్య రామకృష్ణంరాజు యువజన విభాగం అధ్యక్షులు బింగి భరత్ కుమార్ పాల్గొన్నారు.

# కొక్కుల శ్వేత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
మండలంలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ కొక్కుల శ్వేత నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, ప్రభుత్వంతో మాట్లాడి ఎక్స్ గ్రేషియాతో పాటు వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా కల్పించి తక్షణ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం ఆధ్వర్యంలో సంబరాలు

## బాణాసంచా కాల్చి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ దళిత విభాగం





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
నిన్న ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అంశంపై ఏకసభ్య కమిషన్ సిఫార్సులను క్యాబినెట్లో ఆమోదించి అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా కమిటీ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ బృందం చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మున్సిపల్చైర్మన్ బర్రె జహంగీర్ గారు మాట్లాడుతూ 30 సంవత్సరాల మాదిగల న్యాయమైన చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం చట్టపరంగా ఒక పద్ధతి ప్రకారం ఏకసభ్య కమిషన్ను నియమించి కమిషన్ సిఫార్సుల మేరకు నిన్న క్యాబినెట్లో ఆమోదించి అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ మంత్రివర్గ సబ్ కమిటీ చైర్మన్ ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి గారికి వైస్ చైర్మన్ సిలారపు దామోదర్ రాజనర్సింహ గారికి సీతక్క గారికి పొన్నం ప్రభాకర్ గారికి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి అనేక వేల విజ్ఞప్తులను స్వీకరించి శక్తి మేరా పనిచేసినటువంటి రిటైర్డ్ జస్టిస్ ఏకసభ్య కమిషన్ సభ్యులు షమీం అక్తర్ గారికి, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అంశాన్ని పర్యవేక్షించిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్ కుమార్ గారికి పీసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షులు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం గారికి కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.
ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుకుంట్ల బాబురావు, మాజీ కౌన్సిలర్లు ఈరపాక నరసింహ, పడిగెల ప్రదీప్, ఎండి సలావుద్దీన్, రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కొండాపురం గణేష్, తుర్కపల్లి మండల అధ్యక్షులు సోన్నాయిల రఘు, నాయకులు చుక్క స్వామి, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బర్రె నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు తౌర్రి సురేష్, భువనగిరి అసెంబ్లీ యువజనకాంగ్రెస్ఉపాధ్యక్షులుబట్టుసందీప్,కొండ మడుగు అశోక్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోకల యాదగిరి, గ్యాస్ చిన్న,సేవాదళ్ పట్టణ అధ్యక్షులుడాకురి ప్రకాష్,బర్రె నరేందర్,కానుకుంట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు చట్టం చేసి వెంటనే అమలు చేయాలని. బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా, అడిషనల్ కలెక్టర్ కు వినతి





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 5
మహబుబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 50% రిజర్వేషన్లు అమలు కాకపోతే పోరాటం తప్పదు బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్ నేడు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది
ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ దేశంలో అన్ని రంగాల్లో బీసీలు వెనుకబడి పోతున్నారని దుయ్యబట్టారు
రాబోవు గ్రామపంచాయతీ మున్సిపాలిటీ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయాలని డిమాండ్ చేశారు
దేశ జనగణలో కుల గణన జరపాలి అన్నారు బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో బీసీలకు 50 శాతం చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు చేయాలని డిమాండ్ చేశారు కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు రెండు లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు విడుదల చేయాలి అని పిలుపునిచ్చారు రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని కోరారు బడ్జెట్లో నిధులు జనాభా ప్రాతిపదికన కేటాయించాలి అన్నారు ఉపాధి అభివృద్ధికై ఖర్చు చేయాలని తెలిపారు సబ్సిడీ రుణాలు బీసీ వృత్తిదారులకు అందించాలని కోరారు బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని పిలుపునిచ్చారు బీసీలకు బీసీ బందు ఏర్పాటు చేసి ప్రతి బీసీ కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఇచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు
ఈ కార్యక్రమంలో జిల్లా బిసి హక్కుల సాధన సమితి నేతలు వెలుగు శ్రావణ్ చెలగం ప్రవీణ్ ఆబోతు అశోక్ తండా శ్రీనాథ్ డి రమేష్ హర్షవర్ధన్ సిలువేరు వికాస్ నిధిగొండ సత్యం రాజు మురళి శ్రీనివాస్ ఉపేందర్ భద్రయ్య ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# పంగరెక్కల స్వామి ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా





యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.05)
జనసముద్రం న్యూస్
భువనగిరి మున్సిపాలిటీలో గత అయిదు రోజులుగా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిన కారణంగా స్థానిక8వవార్డుపరిధిలోగలజంకానగూడెం, ఖాజీమహేళ్ల,సీతానగర్ ప్రజలకు అ ప్రాంతంలో ఉన్న బోర్లు కాలిపోయిన పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయించటం జరిగింది.
ఇట్టినీటి సరఫరా విషయంలో ఇల్లు ఇల్లు తిరుగుతూ స్థానికమాజీకౌన్సిలర్ పంగరెక్కల స్వామి ఆధ్వర్యంలో ప్రజలతో మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలం వెళ్లదీస్తూ కౌన్సిల్ పీరియడ్ అయిపోయిందన్న అపోహాలో ఉండి ప్రజలకుఅవసరమైన నీటి సరఫరాలో అంతరాయం కలిపిస్తే ఊరుకునేది లేదని,అధికారం ఉన్న లేకున్నా ప్రజల వెంట ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రత్యేక అధికారి పరిపాలనలో మౌలిక సదుపాయాల కల్పనకు అందరికీ సముచిత న్యాయం చేసేలా ఎప్పటికప్పుడు డిమాండ్ చేస్తామని స్వామి పేర్కొన్నారు.

# తాజా మాజీ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య ను కాలని వసూలు ఘనంగా సన్మానం చేశారు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి)
వార్డులోని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు సకాలంలో పరిష్కరించి వార్డు అభివృద్ధికి తోడ్పడిన జమ్మికుంట మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ పోనగంటి మల్లయ్య ను వార్డు ప్రజలు,సన్నిహితులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఐదు సంవత్సరాలు కౌన్సిలర్ గా సేవలందించి ప్రజల మన్ననలు పొందారాని వార్డు అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నాడని, వార్డులో ప్రతి గల్లీలో సిసి రోడ్లు,డ్రైనేజీలు, నిర్మించి, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి నల్ల కలెక్షన్ ఇచ్చి నీటి సౌకర్యం కల్పించారని వార్డు ప్రజలు తెలిపారు. ఐదు సంవత్సరాలుగా వార్డు ప్రజలకు ఎంతో సేవ చేశారాని చెప్పారు. ప్రజా సేవలోనే వుండాలని కోరారు.
ఈసందర్భంగామాజికౌన్సిలర్మల్లయ్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం మున్సిపల్ కౌన్సిలర్ గెలుపు కోసం సహకరించి అత్యధిక మెజారిటీతో గెలుపుకు కారకులైన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధికి తోడ్పడిన ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు చేస్తానని తెలిపారు.
ఈ కార్యక్రమం లో వార్డు ప్రజలు,సన్నిహితులు, అభిమానులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పేద మధ్యతరగతి రైతు సంక్షేమానికి పెద్దపీట మండల అధ్యక్షులు మొగిలి మహేష్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్య తరగతి రైతు సంక్షేమానికి పెద్దపీట వేసేలా ఉందని బిజెపి మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీకి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ అన్ని సామాజిక వర్గాలకు అనుకూలంగా ఉందని అన్నారుఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శిచేపూరి సత్యనారాయణ పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ తాజా మాజీ ఎంపిటిసి తోట కోటేష్ బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి మొగిలి సారయ్య ఊకంటి నరసింహారెడ్డి బత్తిని ప్రశాంత్శివశంకర్ కొత్తూరు భూమయ్య తాటికొండ కుమార్ మధుసూదన్ రెడ్డి ఎడ్ల సురేష్ ముద్దం చందు విటల్ రమేష్ వెంకటరమణ దయ్యాల శేఖర్ జిట్ట కుమార్ చల్ల అనుష్ గుర్రం సమరసింహారెడ్డి రాజిరెడ్డిగంగారంరాజేందర్గంగుసంపత్ తదితరులు పాల్గొన్నారు

# 30 ఏళ్లుగా శాంతియుత ఉద్యమం చేశాం

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ

కంగ్టి జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 5: తమ ఉద్యమంలో గత 30 ఏళ్లలో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు చోటివ్వకుండా తమ ఉద్యమం సాగిందన్నారు.



హైదరాబాద్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చెప్పుల తయారీ, డప్పు వాయిద్యం తమకు వారసత్వంగా వచ్చాయన్నారు. తమ మూలాలు కాపాడుకునేందుకు త్వరలో సాంస్కృతిక కార్యక్రమం చేపడతామని చెప్పారు. 'ఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994లో మొదలుపెట్టాం. 1996 మార్చిలో మొట్టమొదటి బహిరంగసభ నిర్వహించాం. ఉ ధ్యమ విస్తరణ కోసం మొదటి రెండేళ్లు పనిచేశాం. వర్గీకరణ కోసం హైదరాబాద్లో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించాం. లక్షలమందిని సమీకరించినా ఎప్పుడూ సమస్య రాలేదు. ఎమ్మార్పీఎస్ ఎప్పుడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదు. అలా చేస్తే ఇన్నేళ్లు ఉద్యమం నిలబడేది కాదు. అస్తిత్వం కోసమే మా సాంస్కృతిక ప్రదర్శన, దీనికి అనుమతిస్తే శాంతిభద్రతల సమస్య వస్తుందనడం అన్యాయం. ఆరు అంశాలు చూపుతూ అనుమతి నిరాకరిస్తూ నోటీసులు ఇచ్చారు. దానికి వివరణ ఇస్తూ మరో వినతిపత్రం ఇస్తాం. గాంధేయ మార్గంలోనే ప్రయాణం కొనసాగిస్తాం. లక్ష డప్పులు, వేయి గొంతుకల కార్యక్రమానికి సీఎం అనుమతి ఇవ్వాలి. ఫిబ్రవరి 7న కార్యక్రమం అనుమతికి మరోసారి వినతిపత్రం ఇస్తాం. గిన్నిస్ బుక్లో చోటు దక్కేలా కార్యక్రమం ఉ నిర్వహించిన ఉండబోతోంది.' అని మందకృష్ణ మాదిగ అన్నారు

# ప్రజా పోరాటాల కేసులను తక్షణమే ఎత్తివేయాలి

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ

కరీంనగర్(జనసముద్రం న్యూస్): ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల కోసం ప్రభుత్వాలపై పోరాటం చేసిన అన్ని పార్టీల నేతల మరియు ప్రజా సంఘాల నాయకులపై ప్రభుత్వాలు పెట్టిన కేసులను ఎత్తివేయాలి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ప్రభుత్వని కోరుతున్నాము అన్నారు. జిల్లా కేంద్రలో గల చొప్పదండి మండల గుమ్లపూర్ గ్రామ ప్రజలు 2019 సంవత్సరంలో అందరు కలిసి నీటి పారుదల లేని మా గ్రామంలోని మా చెరువులను నింపాలని రైతులు వేసిన పంటలు ప్రతి సంవత్సరం నీళ్లు లేక ఎండిపోతుంటే రైతులు పెట్టిన పెట్టుబడి రాలేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలోఉంటే గ్రామ ప్రజలందరూ కలిసి మన గ్రామంనకు తూర్పున ఆఫ్ కిలోమీటరు దూరంలో శ్రీరాంసాగర్ కెనాల్ నీళ్లు పారుతుంటే పడమర ఆఫ్ కిలోమీటరు దూరంలో గాయిత్రి పంప్ హౌస్ నుండి మధ్య మనేరు నీరు కళ్ల ఎదుటే వెళ్తుంటే గత కెసిఆర్ ప్రభుత్వంపై రైతులందరూ



కలసి ధర్నా చేపట్టారు, కానీ కుట్రతో కొంత మంది రైతులైన బత్తుల లక్ష్మీనారాయణ వెల్మ బాపు రెడ్డి మునిగాల రాజేందర్ ల పై కేసులు నమోదు చేశారు. గత ఐదు సంవత్సరాల నుండి కోర్టు చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కేసును ఎత్తివేయాలి అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వంని కోరారు.

# ఉత్కంఠంగా కొనసాగిన సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ క్రికెట్ లీగ్

## పిఎంపిఎల్ థండర్ స్ట్రైకర్స్ 11వ సీజన్ క్రికెట్ లీగ్ 2025 విజేత







జనసముద్రం న్యూస్, జైపూర్ న్యూస్ ఫిబ్రవరి 5: జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో జరుగుతున్న 11వ సీజన్ క్రికెట్ లీగ్ పోటీల్లో బుధవారంతుది పోరు హోరా హోరి గా కొనసాగింది.

ఫైనల్ కు చేరుకున్న పీఎంపిఎల్ గేమ్ చేంజెర్స్ థండర్ స్ట్రైకర్స్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన థండర్ స్ట్రైకర్స్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. గేమ్ చేంజెసర్స్ జట్టు 20 ఓవర్లలో 126 పరుగులు చేసి ఆలౌట్ అయింది. థండర్ స్ట్రైకర్స్ బౌలర్ ప్రమోద్ యాదవ్ 4 ఓవర్స్ వేసి 16 పరుగులు మాత్రమే ఇచ్చి మూడు కీలక వికెట్లు పడగొట్టాడు.. అనంతరం బ్యాటింగ్ చేసిన థండర్ స్ట్రైకర్స్ ఓపెనర్లు శ్రీనివాస్, విక్కీ మొదటి వికెట్ కి 9 ఓవర్లలోనే 70 పరుగులు జోడించి మంచి శు భారంభం ఇచ్చారు. తర్వాత వచ్చిన కెప్టెన్ శ్రీకాంత్ 39 పరుగులు చేసి నాట్ అవుట్ గా నిలిచి, 16.4 ఓవర్లలోనే 127/3తో జట్టును విజయ తీరాలకు చేర్చాడు. మంచి బౌలింగ్ ప్రదర్శన చేసిన ప్రమోద్ యాదవ్ కి మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు వచ్చింది. ఈ అవార్డు ని ఎస్టిపిపి ఇన్చార్జి ఈడి కే శ్రీనివాసులు గారి చేతులమీదుగా అందుకున్నారు. రన్నర్స్ గా పీఎంపిఎల్ గేమ్ చేంజెర్స్ మరియు రెండవ రన్నర్స్ గాఎస్టిపిపిమవేరిక్స్ జట్లు ట్రోఫీ ని గెలుచుకున్నాయి. అలాగే ఈ సీజన్ మొత్తంలో అటు బ్యాటింగ్లో (84 పరుగులు)ఇటు బౌలింగ్(8 వికెట్లు) లో మరియు ఫీల్డింగ్ లో (4 క్యాచ్ం 3 రనౌట్లు) అత్యుత్తమ ప్రదర్శన చేసిన శ్రీ విష్ణువర్ధన్ రెడ్డికి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు బెస్ట్ ఫీల్డర్ అవార్డు వరించింది. బ్యాటింగ్ లో 121 పరుగులు చేసిన విజయ్ కి బెస్ట్ బాట్స్ మాన్ గా, 11 వికెట్లు తీసిన రత్నాకర్ బెస్ట్ బౌలర్ గా, బెస్ట్ క్యాచ్ అఫ్ ది టోర్నమెంట్ సురేష్ పులి కి వరించింది.

ఉదయం సింగరేణి మరియు పీఎంపిఎల్ హెచ్ఓడి ల మధ్య స్నేహపూర్వక మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో సింగరేణి హెచ్ఓడి జట్టు మొదట బ్యాటింగ్ చేసి 10 ఓవర్లలో 75 పరుగు లు చేసారు. అనంతరం బ్యాటింగ్ చేసిన పీఎంపిఎల్ హెచ్ఓడి జట్టు 69 పరుగులు చేసి పరాజయం పాలయ్యారు. 35 పరుగులు చేసిన సంతోష్ కుమార్, డిజిఎం కి మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు వచ్చింది. ఈ అవార్డు ని ఎస్టిపిపి ఇన్చార్జి ఈడి కే శ్రీనివాసులు గారి చేతులమీదుగా అందుకున్నారు.

ఎస్టిపిపి క్రికెట్ లీగ్ 2025, 11వ సీజన్ లో క్రిక్ హీరోస్ లో 60 వేల పైచిలుకు మ్యాచ్ లను వీక్షించారు. ఈడి శ్రీనివాసులు గారు ఈ మ్యాచ్ లను ఎటువంటి ఆటంకం లేకుండా నిర్వహించిన చీఫ్ కోఆర్డినేటర్ గా వ్యవహరించిన శ్రీ డి . పంతులా ను కోఆర్డినేటర్లుగా వ్యవహరించిన సుబ్బారావు , ఎకే సింగ్ గారిని సురేష్ పులి ని అభినందించారు.

బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో చీఫ్ అఫ్ ఓ అండ్ ఎం జే ఎన్ సింగ్ అఖిల్ కపూర్, కేఎస్ ఎన్ ప్రసాద్, సుధాకర్, రమేష్ చంద్ర సాహూ, సత్యనారాయణ రెడ్డి, సముద్రాల శ్రీనివాస్, ప్రభాకర్ రావు, సింగరేణి ,పవర్మెక్ , పిఈఎస్ మరియు సిఐఎస్ఎఫ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో మ్యాచ్ ను తిలకించి,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# గాంధారి మైసమ్మ జాతర గోడపత్రుల ఆవిష్కరణ



: జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 5: ఈనెల 14 15 16 తేదీలలో జరిగే (బొక్కలగుట్ట ) గాంధారి మైసమ్మ జాతర రావాలని జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సిఐ వేణుచందర్ కు మంచిర్యాల జిల్లా ఆదివాసి నాయక్ పోడు హక్కుల పరిరక్షణ కమిటీ నాయకులు ఆహ్వాన పత్రిక ఈ అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు బైర్నేని అశోక్, భీమిని సంజీవ్, పాత ప్రశాంత్, బిసి కుల రవి, పెద్దల తిరుపతి, పాత రామకృష్ణ పాల్గొన్నారు

# మెడికల్ కాలేజ్ భవన నిర్మాణాన్ని పర్శిలించిన,

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 5
మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఉన్న మెడికల్ కాలేజ్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు,

ఈ సందర్భంగా ఆయన నిర్మాణం జరుగుతున్న బ్లాకులను పరిశీలించారు, షెడ్యూల్ ప్రకారం ఎలాంటి జాప్యం లేకుండా భవన నిర్మాణ పనులను నాణ్యంగా వేగంగా పూర్తి చేయాలని, సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు,

ప్రస్తుతం నిర్వహించబడుచున్న కాలేజీ వసతి గృహంలో వైద్య విద్యార్థులకు త్రాగునీరు సరఫరా, విద్యుత్ సదుపాయం, తదితర సౌకర్యాలు కల్పిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ కు సూచించారు,

సాధ్యమైనంత త్వరగా భవన నిర్మాణ పనులను పూర్తి చేసి



విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా కోరారు,

ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, సంబంధిత ఇంజనీరింగ్, మెడికల్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్లాస్ టీచర్ సంతోష్ మరియు ప్రిన్సిపాల్ పైన శాఖ పరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలి

## పి డి ఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి) హుస్నాబాద్ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న 9 మంది విద్యార్థుల పైన విచక్షణ రహితంగా తీవ్రంగా సెకండ్ ఇయర్ విద్యార్థులు రామ్ చరణ్ అఖిల్ కొట్టడం జరిగింది.

క్లాస్ టీచర్ సంతోష్ సార్ క్లాస్ చెప్తుండగా ఇంటర్ సెకండియర్ విద్యార్థులు రామ్ చరణ్ అఖిల్ ఒకసారి మీరు బయటికి వెళ్ళండి. అని చెప్పడంతో ఆ యొక్క టీచర్ బయటికి వెళ్లిపోవడం జరిగింది. విద్యార్థులను కాపాడాల్సిన టీచర్ సెకండియర్ విద్యార్థులకు సహకరించడం జరిగింది.



హుస్నాబాద్ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తల్లిదండ్రులు ఎందుకు కొట్టారు అని చెప్పి అడగగా సమన్వయం పాటించకుండా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి మీ పిల్లలని ఇక్కడ చదవకుండా చూస్తాము తల్లిదండ్రులను బెదిరిస్తున్న ప్రిన్సిపాల్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బాధ్యతగా ఉండాల్సినటువంటి విధుల పట్ల బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ క్లాస్ టీచర్ పైన శాఖపరమైన చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించాలని పిడిఎస్యు ప్రతి జిల్లా ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము.ం

# జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## సింగరేణి సిఎండి బలరాంకు విన్నవించిన హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్



జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 5: జైపూర్ మండల కేంద్రంలో గల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం హైదారాబాద్ లో గల సింగరేణి భవన్ లో సిఅండ్ఎండి బలరాం ను హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ కలిశారు. ఎన్టిపిసి సంస్థలో ఇచ్చినట్టు అలెవెన్స్ లు ఇవ్వాలని కోరారు.సింగరేణి దత్తత గ్రామాలకు తీరని అన్యాయం జరుగుతుందని,ప్రభావిత గ్రామాలకు న్యాయం చేయాలని కోరారు.సింగరేణి యాజమాన్యం సమస్యలు పరిష్కరించడంలో ముందుకు రాకుంటే నిరవధిక సమ్మెకు సిద్ధంగా వుండాలని రియాజ్ అహ్మద్ కార్మికులు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి నాయకులు హెచ్ఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి,ఉపాధ్యక్షులు సాయికృష్ణ పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో రమాదేవి




జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం
ఫిబ్రవరి5 మెదక్ జిల్లా:
పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో రమాదేవి అధికారులకు సూచించారు. బుధవారం చిన్నశంకరంపేటలోని పోలింగ్ కేంద్రాన్ని ఆమె పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలకు ప్రజాప్రతినిధులు, సహకరించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి అధికారులతో సమావేశాన్ని నిర్వహించి ఎంఎల్సీ ఎన్నికలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ మన్నన్ , హెచ్ఎం దీప్లా నాయక్ రెవెన్యూ సిబంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టి నుండి సోంత గూటికి చెరిన బిజెపి నాయకులు

(జనసముద్రం న్యూస్,
ప్రతినిధి పి శ్రీనివాస్.
ఆమనగల్లుమున్సీపాలిటిపరిధిలోని చంద్రయన్ పల్లి. తాండ 1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ కృష్ణ నాయక్. ఆధ్వర్యంలో
మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి.
సమక్షంలో బిఆర్ఎస్ పార్టి నుండి బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్న



నాయకులు. సురేందర్ నాయక్,ఎన్ గోపి,అశోక్, కేతావత్ వినోద్, కె మల్లేష్, ప్రభాస్,సభావత్శివరాం,విశంకర్,మరియు40మందినాయకులనుబీజేపీకుటుంబంలోకి.స్వాగతించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యొక్క పరివర్తనాత్మక నాయకత్వంపై వారి విశ్వాసం మరియు వికసిత్ భారత్ పట్ల ఆయనకున్న దృకృథం వారిని బీజేపీలో చేరే దిశగా ప్రేరేపించాయి.సుపరిపాలన, సమ్మిళిత అభివృద్ధిపై దృష్టి సారించి, ప్రతి పౌరునికి ఉజ్వల భవిష్యత్తు ఉండేలా సుసంపన్నమైన తెలంగాణను నిర్మించే మా ప్రయత్నాలకు ఈ ముఖ్యమైన జోడింపు శక్తినిస్తుంది. అన్ని అన్నారు ఈకార్యక్రమంలో.కల్వకుర్తి బిజెపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ నరసింహ, కౌన్సిలర్స్ కృష్ణ యాదవ్, చెక్కల లక్ష్మణ్, బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్,సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు విష్ణు చారి, సజ్జ, మల్య,అమ్రు,రమేష్, లక్య, నరసింహ, కళ్యాణ్, శ్రీకాంత్, సివుల, వాసు, శంకర్, సిద్దు, లక్ష్మణ్, రాములు,తదితరులు పాల్గోన్నారు.

# కమలాపూర్ ఎంజెపి బాలుర ఎక్స్పోజర్ విసిట్



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5) కరీంనగర్ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ తాడూరి రవీందర్ ఆధ్వర్యంలో పిఎం శ్రీ పథకంలో భాగంగా ఎక్స్పోజర్ విసిట్ నిర్వహించారు. 700 మంది విద్యార్థులతో 12 బస్సుల్లో వరంగల్ నగరంలోని వెయ్యి స్తంభాల గుడి, జంతు ప్రదర్శనశాల, కాకతీయుల కోటలోని కుష్ మహల్, కూడా పార్కు, లేషన్ షో సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తాడూరి రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధనతో పాటు చారిత్రక కట్టడాలు జంతువుల జీవన విధానాల గురించి తెలపడం కోసం పీఎం శ్రీ పథకంలో భాగంగా ఈ ఎక్స్పోజర్ విసిట్ ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలలో ఉన్న చారిత్రక కట్టడాల గురించి ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవడంతో మరింతగా అభ్యసనకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ మంగా, డిడబ్ల్యూ సరిత, హెల్త్ సూపర్వైజర్ దీప, ఎన్సిసి ఏఎన్ఓ విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136